RNI Reg-No. APTEL/2002/07373

Postal Registration No.VJ/215/2025-27

# నేటి మనదేశం

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Vijayawada, Visakhapatnam, Tirupati & Hyderabad


సంపుటి :24 Vol. No.24 సంచిక : 232 Issue No. 232 విజయవాడ Vijayawada సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: బుధవారం 19-08-2026 Wednesday, August 19 2026 పేజీలు : 8 Pages: 8 వెల: రూ.1-00 Price Rs.1-00

## నిర్మలాసీతారామన్‌కు బాబు, లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు



**అమరావతి, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని దేవుడిని ప్రార్థించారు. అపారమైన శక్తితో దేశ ప్రగతిని ఆమె మిగతా 2లో..

## స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతం



- బీసీల జీవితాల్లో మార్పు తెచ్చే అతిపెద్ద నిర్ణయం
- ఎన్నికల హామీ మాత్రమే కాదు.... తమ రాజకీయ సిద్ధాంతం
- ప్రతి బీసీ కుటుంబం గర్వంగా చెప్పుకొనే రోజు ఇది
- టిడిపి వచ్చిన తరవాతనే ఎందరో బిసి నేతలుగా ఎదిగారు
- అసెంబ్లీ చర్చలో సిఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** బీసీలకు అండగా ఉంటామని తమ ప్రభుత్వం మరోసారి రుజువు చేసిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతానికి పెంపు అంశంపై శాసనసభలో జరిగిన చర్చలో సీఎం మాట్లాడారు. బీసీల జీవితాల్లో మార్పు తెచ్చే అతిపెద్ద నిర్ణయం ఇది అని చెప్పారు. ఇది ఎన్నికల హామీ మాత్రమే కాదని.. తమ రాజకీయ సిద్ధాంతమన్నారు. హామీ ఇవ్వడమే కాకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు చారిత్రక నిర్ణయమని.. ప్రతి బీసీ కుటుంబం గర్వంగా చెప్పుకొనే రోజు ఇది అని చెప్పారు. తెదేపా రాకముందు రాజకీయ అధికారం కొన్ని వర్గాలకే పరిమితమైంది. ఎన్టీఆర్ వచ్చాకే బీసీలకు ఆ అవకాశం దక్కింది. మా పార్టీలో ఎంతోమంది బీసీలు నేతలుగా ఎదిగారు. ఎర్రన్నాయుడు, యనమల రామకృష్ణుడు, కేఈ కృష్ణమూర్తి, అయ్యన్నపాత్రుడు, కళా వెంకట్రావు, దేవేందర్‌గౌడ్ ఉన్నత స్థాయికి చేరుకున్నారు. 1995లో బీసీలకు ఉన్న 20 శాతం రిజర్వేషన్లను 34 శాతానికి మిగతా 2లో..

## ఉరిశిక్షను రద్దు చేయండి

ఇతర సులువైన మరణాలను ప్రసాదించండి... సుప్రీంలో దాఖలైన పిటిషన్ కొట్టివేత



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 18 (ఆర్ఎన్ఎ):** మరణశిక్ష పడిన దోషులను ఉరిశిక్ష నుంచి తప్పించి, సులువుగా మరణించే ప్రక్రియను చేపట్టాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. భారతీయ శిక్షా స్మృతిలో భాగంగా కొన్ని కేసుల్లో ఉరి తీస్తున్న విషయం తెలిసిందే. అయితే ఉరి వేసి దోషిని చంపే ప్రయత్నాలను ఆపేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. ఉరికి బదులుగా, మరేదైనా నొప్పిలేని విధానాన్ని అమలు చేయాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. కాలం చెల్లిన ఉరి విధానాన్ని బహిష్కరించి, దాని స్థానంలో నొప్పి లేకుండా మరణశిక్షను అమలు చేసే విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ సుప్రీంలో పిటిషన్ దాఖలైంది. అయితే ఆ పిటీషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఇక ఈ కేసులో ఇదే తుది తీర్పు కాదని, భవిష్యత్తులో ఈ అంశాన్ని మళ్లీ ప్రస్తావించవచ్చు అని, ఒకవేళ ప్రత్యామ్నాయ మరణాలపై ఏవైనా శాస్త్రీయ ఆధారాలు ఉంటే, దాని ప్రకారం మరణశిక్షను అమలు చేయవచ్చని కోర్టు తన తీర్పులో అభిప్రాయపడింది. ప్రస్తుతం రిట్ పిటీషన్‌ను డిస్మిస్ చేస్తున్నామని, కానీ భవిష్యత్తులో రాజ్యాంగం ధర్మాసనం ఈ విధానంపై మిగతా 2లో..

## వెంకయ్యనాయుడిని ఆదర్శంగా తీసుకోండి

సామాన్యుడిగా వచ్చి..అసామాన్యుడిగా ఎదిగారు

కార్యకర్తలకు బిజెపి అధ్యక్షుడు నబీన్ హితోక్తి



**విశాఖపట్నం, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కార్యకర్త నుంచి జాతీయ నాయకుడిగా ఎదిగిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పోరాటాల స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని బీజేపీ శ్రేణులకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలో పార్టీ శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ చీఫ్ నితిన్ నబిన్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే బీజేపీ అతి పెద్ద పార్టీగా ఉందని అన్నారు. దేశాన్ని మరింత శక్తిమంతంగా చేయడానికి సంకల్పం తీసుకోవాలని ప్రతి కార్యకర్తకు సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశంలో మంచి పాలన అందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమికి మంచి విజయాన్ని అందించిన ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందించడానికి కూటమి ఏర్పాటైందని వివరించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరుగుతున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై మిగతా 2లో..

## రాష్ట్రంలో 1.18 లక్షల హెక్టార్లలో కొబ్బరి సాగు

- కోనసీమ కొబ్బరి రైతులకు అండగా ప్రభుత్వం
- దెబ్బతిన్న చెట్టు స్థానంలో కొత్త మొక్క నాటడమే లక్ష్యం
- ఒక్కో మొక్కకు రూ.1,000 సాయం..
- కాలువల్లో పూడికతీతతో ఉప్పునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- శాసనసభలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కోనసీమలో కొబ్బరి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు తాత్కాలిక ఉపశమనం కాకుండా శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శాసన సభ్యులు గిడ్డి సత్యనారాయణ, బండారు సత్యానందరావులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, దెబ్బతిన్న ప్రతి కొబ్బరి చెట్టు స్థానంలో కొత్త మొక్క నాటించడంతో పాటు కాలువలు, డ్రెయిన్ల పూడికతీత ద్వారా సమస్య మూలాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం మిగతా 2లో..

## 29న రైతు పంచాయితీకి సిద్ధం అవుతున్న పంజాబ్ రైతులు




**న్యూఢిల్లీ, ఆగస్ట్ 18 (ఆర్ఎన్ఎ):** ప్రతిపాదిత భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా పంజాబ్ రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా జగ్జీత్ దల్లేవాల్ నేతృత్వంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 29న దేశ రాజధానిలో 'రైతు పంచాయతీ' జరుగనున్నది. కాగా ఆదివారం ఢిల్లీ మార్చ్‌కు బయలుదేరిన వందలాది మంది రైతులను పంజాబ్ వైపున గల ఖానౌరీ సరిహద్ద వద్ద జింద్ పోలీసులు అడ్డుకున్నారు. బారికేడింగ్‌తో ఆ మార్గాన్ని సీల్ చేశారు. జగ్జీత్ దల్లేవాల్ హర్యానా- పంజాబ్ సరిహద్దులోని దాతాసింగ్ వాలా గ్రామం మిగతా 2లో..

## చరిత్రలో బీసీలు మరిచిపోలేనిరోజు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై హర్షం

గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం అమలు



**అమరావతి, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** 'చరిత్రలో ఈరోజు బీసీలు మరిచిపోలేని రోజు... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది... గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం అమలు కాబోతున్నాయి...' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సంతోషం వ్యక్తంచేశారు. స్థానిక స్వపరిపాలనలో వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పించడంపై శాసనసభలో లఘు చర్చ జరిగింది. మంత్రి సవిత ఈ చర్చను ప్రారంభించారు. బీసీలకు అవకాశం ఇవ్వడం, ప్రాతినిధ్యం కల్పించడం మిగతా 2లో..

## నేను కూడా దిమాగీ నక్సలైట్‌నే

ప్రధాని మోడీ వ్యాఖ్యలపై కేజ్రీవాల్ కామెంట్



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 18 (ఆర్ఎన్ఎ):** ప్రశ్నించే వారంతా దిమాగీ నక్సల్స్ అంటూ తాజాగా ఆప్ కనన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఇప్పటికే చిదంబరం తదితరులు ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా అరవింద్ కేజ్రీవాల్ కూడా మోడీ వ్యాఖ్యలకు ఘాటుగానే స్పందించారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దిమాగీ నక్సల్స్ అంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగుతూనే ఉంది. మోదీ వ్యాఖ్యలపై స్పందించిన ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్.. తను దిమాగీ నక్సల్ అయినందుకు గర్వపడుతున్నానని చెప్పారు. తను నిజమైన దేశభక్తుడినని.. బీజేపీకి భయపడేవాడిని కాదని అన్నారు. 80వ స్వాతంత్య్ర వేడుకల్లో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదం అయిన విషయం తెలిసిందే. దేశంలో ఆయుధాలు పట్టి అడవుల్లో ఉండే నక్సల్స్ ను అంతం మిగతా 2లో..

## స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లకు ఆమోదం

గ్రామీణ ప్రాంతాల్లో 34, పట్టణ ప్రాంతాల్లో 33.1 శాతం రిజర్వేషన్లు

మేయర్ల ఎన్నికలకు ప్రత్యక్ష పద్ధతిలో వెళ్లాలని నిర్ణయం

ఆర్థికసంఘం నిధులు నష్టపోకుండా సకాలంలో ఎన్నికల నిర్వహణ

దాదాపు 55కు పైగా అజెండా అంశాలపై కేబినేట్‌లో చర్చ



**అమరావతి, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించింది. అలానే పట్టణ ప్రాంతాల్లో బీసీలకు 33.1 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించింది. ఎన్నికల హామీ మేరకు బీసీలకు రిజర్వేషన్లను పెంచే అంశంపై ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు చేసిన నేపథ్యంలో కేబినెట్ నిర్ణయంకు ప్రాధాన్యత సంతరించుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలను అక్టోబర్‌లోగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన సుమారు రూ.16,500 కోట్ల నిధులు నష్టపోకుండా ఉండేందుకు ఎన్నికలను సకాలంలో నిర్వహించాల్సిన అవసరాన్ని కేబినెట్ పరిగణనలోకి తీసుకుంది. బిసిలకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, మేయర్ల ఎన్నికలకు ప్రత్యక్ష పద్ధతిలో వెళ్లాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. కర్నూలులో అగస్త్య గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో అక్షత్ గ్రీన్‌టెక్ సోలార్ సెల్, మిగతా 2లో..

## మండలిలో రచ్చ చేసేందుకే వచ్చారా

వైకాపా సభ్యుల తీరుపై మండిపడ్డ కేశవ్



**అమరావతి, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శాసన మండలిలో ప్రజా సమస్యలపై మాట్లాడకుండా, అల్లరి చేసి సభ నుంచి వెళ్లిపోవాలనేది వైకాపా సభ్యుల ఉద్దేశంగా కనిపిస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. మండలి సమావేశాల్లో రెండోరోజు కూడా డీఎస్సీ అంశంపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం నడిచింది. ఛైర్మన్ మోషేను రాజు అధ్యక్షతన కార్యకలాపాలు ప్రారంభం కాగానే... డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయని వైకాపా సభ్యులు వాయిదా తీర్మానం మిగతా 2లో..

**మొదటి పేజీ తరువాయిలు**

## నిర్మలాసీతారామన్‌కు బాబు, లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు

ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా చంద్రబాబు, లోకేశ్ పోస్టు పెట్టారు. 'గౌరవనీయ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఆయురారోగ్యాలతో సంతోషంగా నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటున్నాను. దేశ ప్రగతికి మీరు అదే అంకితభావం, అవిశ్రాంత శక్తితో మార్గనిర్దేశర చేస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. నిర్మలా సీతారామన్‌కు మంత్రి నారా లోకేశ్ కూడా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి ఆమె అందిస్తున్న విశిష్ట సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు. కేంద్ర మంత్రికి మంచి ఆరోగ్యం, సంతోషం, మరింత శక్తి లభించాలని దేవుడిని కోరారు. రాబోయే ఏడాది మరిన్ని విజయాలు సాధించాలని లోకేశ్ ప్రార్థించారు.

## ఉరిశిక్షను రద్దు చేయండి

మీక్ష నిర్వహించే అవకాశం ఉంటుందని కోర్టు తెలిపింది. శాస్త్రీయ విధానాల్లో మరణశిక్షను అమలు చేసే అంశంలో కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని స్వేచ్ఛగా తీసుకోవచ్చని కోర్టు అభిప్రాయపడింది. సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా 2017లో ఈ పిల్ దాఖలు చేశారు. సీఆర్పీసీలోని సెక్షన్ 354(5) కింద ఉరి ద్వారా మరణశిక్షను అమలు చేసే వారు. అయితే ఆ సెక్షన్‌ను సవాల్ చేస్తూ కోర్టులో పిటీషన్ వేశారు. మరణశిక్ష అమలులో భాగంగా ఉరికి బదులుగా ప్రాణాంతక ఇంజెక్షన్ ఇవ్వాలని పిటీషనర్ అభిప్రాయపడ్డారు. అనేక దేశాలు ఉరి తీయడానికి బదులుగా ప్రత్యామ్నాయ రీతిలో మరణశిక్షలను అమలు చేస్తున్నాయన్నారు. మరణశిక్ష అమలు రీతిలపై ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి తెలిపారు. విషపూరిత ఇంజెక్షన్ ద్వారా మరణశిక్ష అమలు చేసే విధానం విజయవంతంగా జరగడంలేదని సీనియర్ న్యాయవాది మీనాక్షి ఆరోరా వాదించారు. ఈ అంశంలో కమిటీని ఏర్పాటు చేయాలని ఆ న్యాయవాది కోరారు.

## 29న రైతు పంచాయితీకి సిద్ధం అవుతున్న పంజాబ్ రైతులు

నుంచి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వరకు 'కిసాన్ బచావో పాదయాత్ర నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇది ఆగస్టు 29న రాజధానిలో 'రైతు పంచాయతీ'తో ముగుస్తుందని తెలియజేశారు. క్రిసాన్ మోర్చా ప్రతినిధులకు హర్యానా అధికారులకు మధ్య జరిగిన మూడు రౌండ్ల చర్చలు అసంపూర్తిగా మిగిలిపోయాయి.

## నేను కూడా దిమాగీ నక్సలైట్‌నే

చేశామని.. దిమాగీ నక్సల్స్ హింసను ప్రేరేపించేందుకు ఎదురు చూస్తున్నారని.. సమాజాన్ని తప్పుడు దోవ పట్టించేందుకు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ల్గ÷ర్యంగా ప్రశ్నించే వారు దిమాగీ నక్సల్స్.. ఎవరైతే బీజేపీకి భయపడకుండా ప్రశ్నిస్తారో వాళ్లంతా మోదీ దృష్టిలో దిమాగీ నక్సల్స్. ఒకవేళ భగత్ సింగ్ , అంబేద్కర్ ఇప్పటికీ బతికే ఉంటే.. వాళ్లను కూడా ప్రధాని మోదీ.. దిమాగీ నక్సల్స్ అనేవారేమోనని మండిపడ్డారు. జవాబుదారీ వ్యవస్థ, అవినీతి లేని సమాజం, ప్రజలకు సౌకర్యాలు, హాస్పిటల్స్ స్కూల్స్, , డ్రైనేజీ సిస్టమ్ మొదలైన వాటిపై ప్రశ్నించే వారు మోదీ దృష్టిలో దిమాగీ నక్సల్సేనా అని ప్రశ్నించారు. నేను నిజమైన దేశ భక్తుడిని అందుకే నేను దిమాగీ నక్సల్.. అంటూ చెప్పుకొచ్చారు.

## మండలిలో రచ్చ చేసేందుకే వచ్చారా

ఇచ్చారు. వాయిదా తీర్మానం తిరస్కరించిన మండలి ఛైర్మన్... ప్రశ్నోత్తరాలు ప్రారంభించారు. దీంతో వైకాపా సభ్యులు ఛైర్మన్ పోడియం చుట్టూ చేరి ఆందోళనకు దిగారు. ప్రశ్నోత్తరాల సమయంలోనే మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణకు ఛైర్మన్.. మాట్లాడే అవకాశమిచ్చారు. శాసనమండలిలో డీఎస్సీ గురించి చర్చ కోరుతుంటే ప్రభుత్వం ఎందుకు వెనుకంజ వేస్తుందని బొత్స ప్రశ్నించారు. వేరే ఫార్మాట్లో రావాలని బొత్సకు ఛైర్మన్ చెప్పినా పట్టించుకోలేదు. దీంతో వైకాపా సభ్యుల తీరుపై శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఛైర్మన్‌ను అగౌరవపరిచేలా ప్రతిపక్ష సభ్యులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎలా నడపాలనేది ప్రజలు నిర్ణయించారని... ప్రజాతీర్పు ప్రకారమే సభను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఎల్‌నినో సమస్య తీవ్రంగా ఉండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి.. ఆ అంశంపై ముందు చర్చించి.. డీఎస్సీ గురించి తర్వాత మాట్లాడతామన్నారు. డీఎస్సీ చాలా ముఖ్యమైన విషయమని బొత్స వాదనకు దిగేందుకు ప్రయత్నించగా... పయ్యావుల తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు. డీఎస్సీ అంటేనే తెలుగుదేశమని... 14సార్లు డీఎస్సీ ఇచ్చామని తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా పని చేసి ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వని బొత్స... ఇప్పుడు డీఎస్సీపై, నిరుద్యోగులపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... డీఎస్సీపై శాసనసభలో మాట్లాడి, మండలిలో చర్చించేందుకు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. వాస్తవ విషయాలు శాసనసభ మాదిరిగానే మండలిలోనూ చర్చించాలన్నారు. మెగా డీఎస్సీపై చర్చకు సమయం కేటాయించాలని డిమాండ్ చేశారు. బీఏసీలో చర్చించి ఏయే అంశాలు చర్చకు పెట్టాలో నిర్ణయించాలని ఛైర్మన్ మోషేన్‌రాజు సూచించారు. వైకాపా సభ్యుల నినాదాల మధ్య సభను 10 నిమిషాల పాటు వాయిదా వేశారు.

## వెంకయ్యనాయుడిని ఆదర్శంగా తీసుకోండి

ప్రధాన మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారని గుర్తు చేశారు. తమ కలలను సాకారం చేసే పార్టీని ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. అనేక ప్రాజెక్టులు ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి డబల్ ఇంజిన్ సర్కార్ పని చేస్తుందని అన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. విపక్షం కాంగ్రెస్ పార్టీ అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తుందని మండిపడ్డారు. దీనిని తిప్పి కొట్టాలని బీజేపీ శ్రేణులకు సూచించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతారహిత్యంగా ప్రధాని మోదీపై వ్యాఖ్యలు చేస్తున్నారని గుర్తు చేశారు. వాటిని ఖండించాలని పార్టీ శ్రేణులకు బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యల్లో నిరాశ కనపడుతోందని వ్యాఖ్యానించారు. విపక్షం వాడే భాష.. దేశాన్ని అస్థిర పరిచేలా ఉందన్నారు. దేశం ముందుకెళ్తుంటే సహించలేక పోతున్నారని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల వైఖరిని ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు.

# స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతం


(మొదటి పేజీ తరువాయి)

పెంచామన్నారు. తెదేపా పాలనలో బీసీల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. కులవృత్తులు, చేతివృత్తులకు అండగా నిలిచాం. బీసీలకు ఆదరణ కింద 341 పరికరాలను 90 శాతం రాయితీతో ఇచ్చాం. బీసీల కోసం రూ.32 వేల కోట్లు ఖర్చు చేశాం. వడ్డెర్లకు 10 శాతం మైనింగ్ లీజులు ఇస్తున్నాం. నేతన్న సేవ కింద ప్రతి కుటుంబానికి రూ.25 వేలు అందజేస్తున్నాం. మత్స్యకారులకు ప్రతి దశలోనూ అండగా ఉంటున్నాం. 217 జీవో రద్దు చేసి మత్స్యకారులను ఆదుకున్నాం. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణుల జీతాలను రూ.25వేలకు పెంచాం. బీసీలు సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకుంటే రూ.95వేల రాయితీ ఇస్తున్నాం. బీసీలకు విద్య, నైపుణ్యం, ఉపాధి, వ్యాపార, రాజకీయ ప్రాతినిధ్యం ఇస్తాం. మేం తెచ్చిన బీసీ రిజర్వేషన్లు ఎవరికీ వ్యతిరేకం కాదు. రాజ్యాంగ పరిమితులు పాటిస్తూనే సామాజిక న్యాయం చేస్తున్నాం. సమాజంలో ప్రతి వర్గానికీ అవకాశం కల్పించాలనేది మా లక్ష్యం' అని చంద్రబాబు అన్నారు. అందుకే బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు నాయుడు అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించడం కేవలం ఎన్నికల హామీ కాదని, అది తమ రాజకీయ సిద్దాంతంలో భాగమని చంద్రబాబు స్పష్టం చేశారు. హామీలు ఇవ్వడంతోనే ఆగిపోకుండా వాటిని అమలు చేసి చూపిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం బిసిలకు రిజర్వేషన్ల విషయంలో చేసిన అన్యాయన్ని సరిచేయడానికి ప్రత్యేక క్యాబినెట్ పెట్టి నిర్ణయం తీసుకున్నట్లు సీఎం చెప్పారు. 2024 ఎన్నికల్లో ఈ స్థాయి గెలుపుకు కారణం బిసిల వల్లేనని చెప్పుకొచ్చారు. 94శాతం స్ట్రయిక్ రేట్ 57శాతం ఓట్లు వచ్చాయంటే అది బిసిల వల్ల, నాయకత్వంపై ఉన్న నమ్మకం వల్ల మాత్రమేనని పేర్కొన్నారు. బిసిలకు న్యాయం చేయాలని తాను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ నేతలు ఎన్నికలకు ముందే నిర్ణయం తీసుకున్నామన్నారు. బీసీలకు రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పారు. ఈ రెండు అంశాలకు సంబంధించిన నిబంధనలు చట్టాల్లో ఉన్నాయని వివరించారు. అర్బన్ లోకల్ బాడీల్లో మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకునే విధానం ఉంటుందని చంద్రబాబు వెల్లడించారు. రాబోయే రోజుల్లో 28 జిల్లా పరిషత్‌లు ఏర్పడే అవకాశం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లను కాపాడటంలో గత ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు అండగా ఉంటుందనే విషయాన్ని ఈ నిర్ణయం మరోసారి నిరూపించిందన్నారు. టీడీపీ ఆవిర్భావానికి ముందు రాజకీయాల్లో ఫ్యూడలిజం ఉండేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలనే ఆలోచనతో ముందుకెళ్లారని తెలిపారు. ఎర్రం నాయుడు, కేఈ కృష్ణమూర్తి, అయ్యన్నపాత్రుడు, యనమల రామకృష్ణుడు, తెలంగాణలో దేవేందర్ గౌడ్ వంటి నాయకులను రాజకీయంగా ముందుకు తీసుకురావడంలో ఎన్టీఆర్ కీలక పాత్ర పోషించారని చంద్రబాబు పేర్కొన్నారు. 1995లో తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చామని చంద్రబాబు గుర్తుచేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారిన తర్వాత బీసీలకు అన్యాయం జరిగిందని అన్నారు. అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో ఎంఎస్ 176ను హైకోర్టులో సవాలు చేయగా.. న్యాయస్థానం దానిని కొట్టివేసిందని, అయితే ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించలేదని చంద్రబాబు విమర్శించారు. 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 24.5 శాతానికి తగ్గించారని వ్యాఖ్యానించారు. బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వడంలో టీడీపీకి ముందు, టీడీపీ తర్వాత అనే చర్చ జరగాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అన్నారు. బీసీలకు రాజకీయ సాధికారత కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 2019లో వైకాపా ప్రభుత్వం వచ్చాక బీసీలకు అన్యాయం జరిగింది. రిజర్వేషన్ల పెంపుపై కొందరు హైకోర్టుకు వెళ్లారు. ఉన్నత న్యాయస్థానం ఆ జీవోను కొట్టేసినా గత ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లలేదు. బీసీలకు ద్రోహం చేయడంలో వైకాపా నాయకుడు జగన్ నంబర్ వన్. 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించారు. దీంతో వైకాపా హయాంలో 16,800 మంది బీసీ నేతలు నష్టపోయారు. ఎంపీటీసీ నాగరాజును కర్నూలు ఎంపీగా చేసిన ఘనత ఎన్డీయేది. వడ్డెర మహిళ దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చాం అని అన్నారు. వైకాపా హయాంలో అనేక మంది బీసీ నేతలను వేధించారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అయ్యన్నపాత్రుడిని ఇబ్బంది పెట్టారు. తెదేపాకు మద్దతుగా ఉన్నారని అనేక మంది బీసీలను హత్య చేశారు. ఆయా వర్గాలపై కిరాతకంగా ప్రవర్తించారు. 56 బీసీ కార్పొరేషన్ల పేరిట నాటకాలు ఆడారు. డీఎస్సీపై 350 కేసులు వేసి ఇబ్బందులు పెట్టారు. ఉపాధ్యాయ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లపై కోర్టుకు వెళ్తే చరిత్రహీనులుగా మిగులుతారు.. జాగ్రత్త.

# స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

మాడ్యూల్ ప్లాంట్, డేటా సెంటర్ల ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది తిరుపతి, సూర్యలంక, కేశరపల్లి, కాకినాడలో స్టార్ హోటళ్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసింది. దాదాపు 55కు పైగా అజెండా అంశాలపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి.. పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలు, మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్ల ప్రత్యక్ష ఎన్నికలు, పరిశ్రమలు, ఇంధనం, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, మౌలిక వసతులకు సంబంధించిన పలు అంశాలపై కేబినెట్ నిర్ణయాలు తీసుకుంది. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్లు, ఛైర్మన్ల ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే డిప్యూటీ మేయర్లు, డిప్యూటీ ఛైర్మన్ల విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తూ.. ఒక్కరికి మాత్రమే పరిమితం చేయాలని నిర్ణయించింది. పరిశ్రమలు, ఐటీ, ఇంధనం, పర్యాటక రంగాలకు సంబంధించి కూడా కేబినెట్ పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. కర్నూలులో అగస్త్య గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే 12 గిగావాట్ల సిలికాన్ ఇంగాట్, వేఫర్ ఎ÷-లాంట్ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలో అక్షత్ గ్రీన్‌టెక్ ఆధ్వర్యంలో సోలార్ సెల్, మాడ్యూల్ ఎ÷-లాంట్, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలి తీసుకున్న నిర్ణయాలకు మంత్రివర్గం



ఆమోదం తెలిపింది. తిరుపతి, సూర్యలంక, కేశరపల్లి, కాకినాడ ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇంధన రంగంలో హైబ్రిడ్, సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. అమరావతి రైల్వే లైన్ కోసం భూసేకరణ, ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించిన అంశంపైనా నిర్ణయం తీసుకుంది. హ్యామ్ మోడల్‌లో రూ.7,469.46 కోట్లతో రోడ్లు, పార్కుల అభివృద్ధి చేపట్టాలని నిర్ణయించింది. రాష్ట్రంలో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాల విషయంలోనూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ ప్రకటించేందుకు ఆమోదం తెలిపింది. బీసీ విద్యార్థుల కోసం జేఈఈ, నీట్ పరీక్షల శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉన్నత విద్యా రంగానికి సంబంధించి ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉన్నత విద్యలో ఫీజుల నిర్ణయానికి కొత్త కమిషన్ ఏర్పాటు చేసే బిల్లుకు కూడా ఆమోదం తెలిపింది. దీంతో రాష్ట్రంలోని ఉన్నత విద్యా వ్యవస్థలో మరిన్ని మార్పులకు మార్గం సుగమం కానుంది. ఏపీఎస్‌బీసీఎల్‌కు రూ.5 వేల కోట్ల వర్కింగ్ క్యాపిటల్ రుణం ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అవయవ మార్పిడికి సంబంధించిన ట్రాన్స్‌ఎ÷-లాంటేషన్ బిల్లుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ఫేజ్-2 నీటి ప్రాజెక్టులపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగింది. ఇదిలావుంటే ద్రవ్యోల్బణం పెరుగుతున్నందున ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర మంత్రివర్గం అంజెడా అంశాలు ముగిశాక వివిధ పరిణామాలపై సీఎం చర్చించారు. సోషల్ మీడియాలో వస్తున్న నెగిటివ్ కామెంట్లపై ధీటుగా స్పందించాలని మంత్రులకు సూచించారు. అక్టోబర్‌లోగా స్థానిక ఎన్నికలు జరగకుంటే రూ.12150 కోట్లు అర్బన్ లోకల్ బాడీ నిధులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. న్యాయ పరిధిలో 23 మున్సిపాలిటీల విలీన ప్రక్రియను తర్వాత చూసుకుందామని.. ముందైతే అన్నింటిలోనూ ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. మద్యం బ్రాండ్‌లు పిచ్చి పిచ్చి పేర్లతో రాకుండా కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అక్రమార్కులు కంటైనర్లలో ఇసుక తరలింపునకు యత్నిస్తుంటే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# రాష్ట్రంలో 1.18 లక్షల హెక్టార్లలో కొబ్బరి సాగు

(మొదటి పేజీ తరువాయి)

కృషి చేస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో 1.18 లక్షల హెక్టార్లలో కొబ్బరి సాగు జరుగుతుండగా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే 0.36 లక్షల హెక్టార్లలో కొబ్బరి సాగవుతోందని మంత్రి తెలిపారు. కోనసీమ జిల్లాలో సుమారు 10 వేల హెక్టార్లలో కొబ్బరి తోటలు కౌలు రైతుల ద్వారా సాగవుతున్నాయని వివరించారు. గత ఐదేళ్లుగా కాలువల్లో సక్రమంగా పూడికతీత చేపట్టకపోవడంతో సముద్రపు ఉప్పునీరు బ్యాక్ వాటర్ రూపంలో వెనక్కి వచ్చి నేలలో లవణీయత పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. దీని ప్రభావంతో పైకి ఆరోగ్యంగా కనిపించే కొబ్బరి చెట్లు కూడా అకస్మాత్తుగా కుంగిపోయి చనిపోతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమస్యను తాను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించానని, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. దెబ్బతిన్న ప్రతి కొబ్బరి మొక్క స్థానంలో కొత్త మొక్క నాటేందుకు ఒక్కో మొక్కకు రూ.1,000 చొప్పున ఆర్థిక సహాయం అందించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. కొత్త మొక్కలు నాటడంతోనే సమస్య పరిష్కారం కాదని మంత్రి స్పష్టం చేశారు. కాలువలు, డ్రెయిన్లలో పూడిక తొలగించకుండా ఎన్ని మొక్కలు నాటినా, ఎంత పెట్టుబడి పెట్టినా ఆశించిన ఫలితం ఉండదన్నారు. అందుకే సమస్యకు మూలమైన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మొదటి విడతలో శంకరగుప్తం కాలువ పనులకు నిధులు కేటాయించామని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పటికే శంకుస్థాపన చేశారని తెలిపారు. ఈ పనులు పూర్తయితే రెండు, మూడు నియోజకవర్గాల్లో ఉప్పునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. మిగిలిన కాలువలను కూడా ఒక సమగ్ర ప్రాజెక్టుగా చేపట్టి శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కొబ్బరి రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. కొబ్బరి అభివృద్ధి మండలి (అఊ) సహకారంతో 2017-18 నుంచి 2024-25 వరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 5,250 హెక్టార్లను పథకం పరిధిలోకి తీసుకొచ్చినట్లు వివరించారు. కొత్త కొబ్బరి తోటల విస్తరణకు హెక్టారుకు రూ.56 వేల సబ్సిడీని రెండేళ్లలో రూ.28 వేల చొప్పున రెండు సమాన వాయిదాల్లో అందిస్తున్నామన్నారు. ఉద్యానవన తోటల విస్తరణకు సంబంధించిన కార్యక్రమం కింద గుంటలు తవ్వడం, మొక్కలు నాటడం, సాగు పరికరాలు తదితరాలకు మూడు సంవత్సరాల పాటు హెక్టారుకు రూ.2,47,950 వరకు ఆర్థిక సహాయం అందించే అవకాశం ఉందన్నారు. కోనసీమలో కొబ్బరి రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక ప్రాంతీయ కొబ్బరి బోర్డు కార్యాలయం ఏర్పాటు చేయాలని 2024లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ కేంద్ర మంత్రికి లేఖ రాశారని మంత్రి గుర్తుచేశారు. కేంద్రంలోని కొబ్బరి బోర్డు సహకారంతో కొత్త ప్లాంటేషన్లను ప్రోత్సహించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కొబ్బరి రైతుల ఆదాయాన్ని పెంచేందుకు అంతర పంటల సాగును పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని అచ్చెన్నాయుడు చెప్పారు. పామాయిల్ తోటల్లో మాదిరిగానే కొబ్బరి తోటల్లో కోకో, అరటి, కూరగాయలు వంటి అంతర పంటలు సాగు చేస్తే రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. ఈ దిశగా వ్యవసాయ, ఉద్యానవన శాఖల ద్వారా రైతులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. కోనసీమలో దెబ్బతిన్న ప్రతి కొబ్బరి చెట్టు స్థానంలో కొత్త మొక్క నాటించాలన్నదే మా లక్ష్యం. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా దీనికి ఒక నిర్దిష్ట కాలపరిమితి పెట్టుకుని పనిచేస్తాం. కొత్త మొక్కలు నాటించడంతో పాటు ఉప్పునీటి సమస్యకు కారణమైన కాలువలు, డ్రెయిన్ల సమస్యను కూడా పరిష్కరించి కొబ్బరి రైతులకు శాశ్వత భరోసా కల్పిస్తాం అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# చరిత్రలో బీసీలు మరిచిపోలేని రోజు

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ సాధికారిత కల్పించడం తమ విధి అని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు ఈరోజు మంత్రి మండలిలో ఆమోదించామన్నారు. బీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు జగన్ ప్రభుత్వం కోత పెట్టడం వల్ల 16 వేలకు పైగా పదవులకు బీసీలు దూరమయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం శాసనసభలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల బిల్లు చర్చ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు ఎస్.సవిత మాట్లాడారు. బీసీల పక్షపాత్రి ప్రభుత్వం తమదని మరోసారి రుజువైందన్నారు. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పించాలని నిర్ణయించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం మేర రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై మంత్రిమండలిలో ఆమోదించా మన్నారు. అసెంబ్లీలో కూడా ఆమోదిస్తున్నా మన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఆనాడు అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు మొట్టమొదటిసారిగా 1994లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. ఇప్పుడు మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల కల్పనతో బీసీలకు రాజ్యాధికారంలో అవకాశం కలుగుతుందన్నారు. తమను తాము పాలించుకునే అవకాశం కలుగుతుందని, చరిత్రలో నేడు మరిచిపోలేని రోజు అని మంత్రి సవిత ఆనందం వ్యక్తం చేశారు. బీసీలకు మరోసారి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడానికి సీఎం చంద్రబాబు నిర్ణయించారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించబోతున్నామని చెప్పారు. బీసీలకు రాజకీయ పట్టం కల్పిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు సవిత ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు రాకతో బీసీలకు మరోసారి మంచిరోజులు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత మొదటి బ్జడెట్‌లో రూ.39 వేల కోట్లు, రెండో బ్జడెట్ లో రూ.47 వేల కోట్లు, మూడో బడ్జెట్‌లో రూ.51 వేల కోట్లు బీసీలకు కేటాయించామని చెప్పారు. అధికారంలోకి రాగానే స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద ప్రభుత్వ తదుపరి చర్యకు పంపించామని చెప్పారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## నషా ముక్త్ భారత్‌పై అవగాహన




**కాకినాడ, ఆగస్టు 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** స్థానిక సీబీఎం కళాశాలలో నషా ముక్త్ భారత్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి జాగరపు విజయ మాదకద్రవ్యాలు, మద్యం తదితర వ్యసనాలకు బానిస కావడం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు కుటుంబ సంబంధాలు తింటాయన్నారు. సామాజిక సమస్యలు, విద్య, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడటం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. సోషల్ వర్కర్ ఎస్. చిన్నబాబు మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణ, బాలల సంక్షేమం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు, పిల్లలకు అందుబాటులో ఉన్న వివిధ సేవలు, చట్టపరమైన రక్షణలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్యానెల్ అడ్వకేట్ సునీల్ కాంత్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన చట్టాలు, వాటి అమలు విధానం, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు పాల్పడినప్పుడు ఎదురయ్యే చట్టపరమైన పరిణామాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు ఏసుబాబు, బషీర్, వసంతకుమారి, కళ్యాణి, పారా లీగల్ వాలంటీర్లు మల్లికార్జున్, అబ్దుల్ ఎస్. రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ క్రాంతిరేఖ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## విఘ్నేశ్వర స్వామికి 200 గ్రాముల వెండి బహుకరణ



**కాకినాడ, ఆగస్టు 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** జనసేనా పార్టీ సీనియర్ నాయకులు మల్లాడి రాజేంద్రప్రసాద్ ,కనకదుర్గ దంపతులు విఘ్నేశ్వర స్వామి కి 200 గ్రాముల వెండి బహుకరించారు. మంగళవారం36 వ వార్డు దుగ్గిరాలవారి వీదిలో గల వ ఆలయానికి సుమారు 48 వేల రూపాయలు విలువ చేసే వెండి నీ ఇవ్వడం పట్ల పలువురు అభినందించారు. వెండిని అమ్మవారి రజిత చీర తయారీలో వినియోగించవలసిందిగా మల్లాడి రాజేంద్రప్రసాద్ దంపతులు కోరినట్లు ఆలయ కమిటీ కార్యదర్శి నల్లూరి శ్రీనివాస్ తెలిపారు . ఈ సందర్భంగా మల్లాడి రాజేంద్రప్రసాద్ దంపతులను ఆలయ మర్యాదలతో శాలువాతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్ధ ప్రసాదాలు అందజేశారు కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు నల్లమిల్లి వెంకటరెడ్డి, ట్రెజరర్ మండవిల్లి వెంకన్నబాబు , జాయింట్ సెక్రటరీ నున్న ఈశ్వరరావు అన్నదాన విభాగం ఆర్గనైజర్ అమలకంటి సూర్య ప్రకాష్ , సభ్యులు నాగం సుబ్బారావు,సాధనాల శ్రీనివాస్ , సాలగ్రామ సర్వేశ్వర రావు ,చిల్లా రమణా రెడ్డి, మిడిమళ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నేటి మనదేశమ్ సంపాదకీయం**

# ముష్కరుల కదలికలపై కన్నేయాలి!

గతేడాది ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన వెనక ల్‌ఖైదా అనుబంధ సంస్థల ప్రమేయం ఉన్నట్లు అంతర్జాతీయ సంస్థలు గుర్తించాయి. ఐక్యరాజ్య సమితి కూడా దీనిని గుర్తించింది. భారత్‌లో దాడులకు అల్‌ఖైదా పథకాలు రచిస్తోందని, అనుబంధ సంస్థలను పూ÷-రోత్సహిస్తోందని అంటున్నారు. ఢిల్లీ ఎర్రకోట ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయపడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. ఎన్‌ఎస్‌జీ, ఎన్‌ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరించారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారతదేశాన్ని భస్మీపటలం చేయడం లేదా...ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళ్లు రుజువు చేశాయి. మొన్నటికిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. తరవాత ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణ కాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇస్లామిక్ టెర్రరిస్టులు లక్ష్యం భారత్ దాడులు జరిగిన ప్రతిసారీ రుజువు అవుతూనే ఉంది. ఈ విషయంలో వారికి గట్టి బుద్ధి చెప్పకపోతే దేశం మరిన్ని దాడులకు గురికాక తప్పదు. ఇదిలావుంటే పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ హిందువులపై అక్కసు వెళ్లగక్కారు. దేశ విభజన సమయంలో దాదాపు 30 శాతంగా ఉన్న హిందువులు ఇప్పుడు 3 శాతానికి పడిపోయారు. బెదిరింపులు, ఒత్తిళ్లతో మతమార్పిళ్లు చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. పాక్‌లో ఇప్పుడున్న 3శాతం మంది హిందువులను పాక్ ముస్లింలు భరించే స్థితిలో లేరని జర్దారీ చేసిన వ్యాఖ్యలు మనకు ఓ హెచ్చరిక లాంటివి. ఈ క్రమంలో ప్రతి ఉగ్రదాడి వెనక పాక్ హస్తం ఉండడంతో పాటు, నిరంతరం అది ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూనే ఉంది. ఇటీవవల పాక్‌కు చెందిన మాజీమంత్రి ఒకరు లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్‌కు శిష్యుడినని ప్రకటించుకున్నారు. ఇవన్నీ కూడా తేలికగా తీసుకోరాదు. కేవలం ఆపరేషన్ సిందూర్‌తో ఇది సమిసి పోలేదని గుర్తించాలి. ఎప్పటికప్పుడు దాడుల ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు భారత్‌కు సవాల్ విసురుతూనే ఉన్నారు. మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు. ఉగ్రవాదులను గుర్తించి, వారి కదలికలను ప్రజలు కూడా గుర్తించాలి. మన పక్కన ఎవరు ఏం చేస్తున్నారో కన్నేసి ఉంచాలి. ఎందుకంటే మత మార్పిళ్లు, దాడులు ఆయుధంగా ఇస్లామిక్ ఉగ్రవాదులు నిరంతరం పంజా విసురుతూనే ఉన్నారు. పుణెలో టిసిఎస్ కంపెనీలో మతమార్పిడికి ఎలాంటి కుట్రలు చేశారు చూశాం. ఇవన్నీ ఓ పద్దతి ప్రకారం జరుగుతున్నాయి. ఇలాంటి ముష్కరులకు మనదేశంలో ఉండే స్థానం లేకుండా చేయాలి. పుల్వామా దాడి తరవాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఏదో రకంగా ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదులతో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడుతున్నారు. ఇకపోతే గతంలో ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్ లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడి సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండడం మంచిది. ఎవరు ఎలా ఉంటున్నారో గుర్తించాలి. వారి నయవంచక మాటలకు నమ్మి పోసపోవద్దు. ముఖ్యంగా ఎక్కడెక్క ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయిలో ప్రజజలు అప్రమత్తంగా ఉండాలి. కొత్తగా వస్తూ పోతున్న వారి కదలికలను గుర్తించాలి. ఎవరు ఎక్కడికి వెళుతున్నారు..ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా అధికారుల బాధ్యతలను భుజాన వేసుకోవాలి. దుర్ఘటనలు జరిగిన తరవాత చింతించే బదులు అనుమానంతో మన పనులు మొదలు పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకోకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండడం అలవర్చుకోవాలి. ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో..ఎక్కడి నుంచి వస్తారో తెలియదు. ప్రాణాలు కాపాడాల్సిన వైద్య వృత్తిలో ఉన్నవారు కూడా మతం ముసుగులో మారణకాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణ్నాలు తీయడం ఓ లెక్క కాదని గతంలో రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థలు వేటాడుతూనే ఉన్నాయి. పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం వివిధ రూపాల్లో మనపై నిరంతరం దాడులకు పురమాయిస్తోంది. ఈ దేశంపై మారణహోమం సృష్టిస్తున్న కొందరు మనదేశం ఏమయినా ఫర్వాలేదు..తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి. అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్రమూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాలు ఇలా...ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, మెట్రో స్టేషన్లలో ప్రజలే అనుమానంతో పరిశీలన చేయాలి. పోలీసులకు అనుమానలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే విజిలెన్స్ పాత్రను పోషించాలి. అప్పుడే మనచుట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోలగం.

# దిమాగీ నక్సల్స్..మరో పార్టీ పుట్టుక

## ప్రధాని నోట మాటరావడం ఆలస్యం.. సోషల్ మీడియాలో ఉత్పన్నం

**న్యూఢిల్లీ,ఆగస్ట్18(ఆర్ఎన్ఎ):** కాక్రోచెస్ అంటూ సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యల ఆధారంగా కాక్రోచ్ జనతాపార్టీ పుట్టుకు వచ్చింది. ఇటీవల ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద తన సత్తా చాటింది. ఇప్పుడు ఇలాంటిదే మరో పార్టీ పుట్టుకు వచ్చింది. సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించామని.. దిమాగీ నక్సల్స్ మాత్రం మిగిలారంటూ ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. ఈ వ్యాఖ్యల ఆధారంగా కొత్తపార్టీ పుట్టుకువచ్చింది. మోదీ ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోనే దిమాగీ నక్సల్ అనే పేరుతో ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లో తెరిచిన పార్టీ ఖాతాలకు అనూహ్య ఆదరణ లభించింది. ఇన్‌స్టాలో 1.81 లక్షలమంది, ఎక్స్‌లో 7000 మంది ఆ ఖాతాలను అనుసరించారు. ఇన్‌స్టాలో దిమాగి నక్సల్ జనతా పార్టీ అనే పేరుతో ఖాతాలు తెరిచారు. యువత ప్రశ్నించడమే కాదు, సమస్యలకు పరిష్కార మార్గాలను కూడా వెతకాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఐఐటీ ఢిల్లీ యాభై ఏడవ స్నాతకోత్సవంలో చేసిన వ్యాఖ్యల సంగతి ఎలా ఉన్నా యువత ప్రశ్నిస్తూనే ఉంది. సమస్యలకు పరిష్కరాం చూపాలని ప్రధాని మోడీ అనడం చూస్తుంటే..పాలకులు ఎందుకన్న ప్రశ్న ఉదయిస్తోంది. నిజానికి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఎవరిది? అధికారంలో ఉన్న పాలకులదాకాదా అన్నది తేల్చాలి. 2014లో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పుడు యువతకు ఎన్నో ఆశలు కల్పించింది. ఉద్యోగాల కల్పన, నైపుణ్యాభివృద్ధి, తయారీ రంగం విస్తరణ, పెట్టుబడుల పెంపు, అవినీతి నిర్మూలన,



నల్లధనాన్ని వెనక్కి రప్పించడం వంటి అంశాలపై ఎన్నో హామీలు ఇచ్చారు. అవన్నీ మరచిపోవడం మోడీకి తగదు. ఇవన్నీ పక్కన పెట్టి దిమాగీ నక్సల్స్ అని మేధావులను దూషించడం కూడా సరికాదు. ఇప్పటివరకు యువతకు ఎన్ని ఉద్యోగాలు వచ్చాయంటే.. చెప్పలేం. ఆందోళనలు చేస్తున్న యువతను చూసైనా పాలకులు కళ్లు తెరవాలి. పేపర్ లీకేజీలతో విద్యార్థుల ఆశలపై నీల్లు చల్లడం వల్లనే కదా యువత ఆందోళన బాట పట్టింది. నీట్ వివాదం ఈ పరిస్థితికి ఒక ఉదాహరణ మాత్రమే. విద్యార్థులు నెలల తరబడి ఆందోళనలు చేస్తే, వారి సమస్యలను వినడం, విచారణ జరిపించడం, బాధ్యులపై చర్యలు తీసుకోవడం లాంటి పనులను ప్రభుత్వం చేయడంలేదు. పైగా నిరసనకారులకు 'పరిష్కారం మీరే చూపండి' అని చెప్పడం ద్వారా ఏం సందేశాన్ని ఇవ్వదలుచుకున్నారో మేడీ చెప్పాలి. ఈ చర్య నిశితంగా పరిశీలిస్తే ప్రభుత్వం పాలనా బాధ్యతలు నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టుగా ఉంది. పరిష్కారం చూపాలంటే ముందు యువతకు అధికారంలో భాగస్వామ్యం కల్పించాలి. నిజానికి యువత కోరుతున్నది కూడా ఈ దేశ అభివృద్ధిలో తమను కూడా భాగస్వాముల్ని చేయమని, తమకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించమని అంటున్నారు. తద్వారా వికసిత భారత్‌లో తమను కూడా భాగస్వాములను చేయమంటున్నారు. ఇవి ఏవీ జరగకుండా, అన్నింటికీ దూరంగా ఉంచడం వల్ల అభివృద్ధి ఎలా జరుగుతుందని అనుకుంటున్నారో వివరించాలి. యువత ప్రశ్నలు నీట్‌కే పరిమితం కావాల్సిన అవసరం లేదు. పెరుగుతున్న విదేశీ అప్పు, ధరలు, నిరుద్యోగం, అవినీతి ఆరోపణలు, పరిపాలనలో జవాబుదారీతనం, రాజకీయ ఫిరాయింపులు, దర్యాప్తు సంస్థలు, ఎన్నికల వ్యవస్థ వంటి కీలక సంస్థల స్వతంత్రతపై వ్యక్తమవుతున్న సందేహాలు.. ఇవన్నీ ప్రశ్నించాల్సిన అంశాలే. అయితే ప్రభుత్వం తన అధికారాన్ని ప్రశ్నను అణచడానికి కాకుండా, సమస్యను పరిష్కరించడానికి వినియోగిస్తే అసలు సమస్యే ఉండదు. కానీ ప్రభుత్వ ధోరణి అలా కనిపించడం లేదు. యువత పరిష్కారాలు చూపాలి, అయితే ప్రభుత్వాన్ని ప్రశ్నించకూడదు అంటే కుదరదు. అందుకుఏ దిమాగీ నక్సల్ అనగానే పార్టీ పుట్టుకు వచ్చింది. ఇది ఓ రకంగా ప్రశ్నించడానికే అనుకోవాలి. ప్రశ్నలకు నాయకులు పరిష్కారాలు చూపించడానికి సిద్ధంగా ఉండాలి.

# పొంగులేటి వెంటనే రాజీనామా చేయాలి

## నిషేధిత జాబితా భూములకు నైతిక బాధ్యత వహించాలి... సారీలు చెప్పి సరిపుచ్చుకోవడం కుదరదు

## బాధితుల కోసం జనతా గ్యారేజ్ తెరిచే ఉంటుంది... బిఆర్ఎస్ నేత హరీస్ రావు డిమాండ్




**హైదరాబాద్,ఆగస్ట్18(ఆర్ఎన్ఎ):** మీ భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి విడిపించే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు రిజిస్ట్రార్ ఆఫీస్ చుట్టూ.. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు. పొంగులేటి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. న్యాయబద్ధంగా, కష్టార్జితంతో సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో ఉంటే ఫోన్ చేయాలంటూ ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చిందని, అయితే ఆ టోల్ ఫ్రీ నెంబర్ పనిచేయడం లేదని హరీశ్‌రావు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన టోల్ ఫ్రీ నంబర్ పని చేయకపోయినా మా జనతా గ్యారేజ్ అంటే తెలంగాణ భవన్ తలుపులు మీకోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయని హరీశ్‌రావు అన్నారు. మూసిపరివాహక ప్రాంతంలోని ఇండ్లను హైడ్రా కూలగొట్టే ప్రయత్నం చేసినప్పుడు జనతా గ్యారేజ్ తలుపు తట్టారని, అప్పుడు వాళ్లకు న్యాయం చేశామని అన్నారు. అదేవిధంగా నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్ల విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తుగ్లక్ నిర్ణయాలతో రాష్ట్ర పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని వ్యాఖ్యానించారు. రాత్రికి రాత్రే కాలనీల్లో ప్రభుత్వం అమ్మిన భూములు, హెచ్ఎండీఏ అమ్మిన భూములను కూడా నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. 'మీరు చేసిన తప్పులకి ప్రజలకు ఎందుకు శిక్ష అని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు నా చేతిలోకి రావాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారులు తప్పు చేశారు.. సారీ అని పొంగులేటి చెప్తే సరిపోతుందా? ఇది 30 శాతం గవర్నమెంట్... ఏ పని కావాలన్నా 30శాతం కమిషన్ అడుగుతున్నారని అంటూ విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో ఉందని.. మరి సీఎం ఎక్కడ మీసేవకు వెళ్లి దరఖాస్తు చేసుకున్నారో చెప్పాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. నిషేధిత భూములతో పాటు ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములను కాజేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. నిషేధిత జాబితాల నుంచి తొలగించిన భూముల లిస్టును పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి కలిసి కుట్ర చేస్తున్నారని.. తప్పు వారు చేసి అధికారులపై నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులూ జాగ్రత్త.. మీరు తప్పు చేస్తే రేపు మీరే బలవుతారు. మీ కమిషన్ల కోసం పెన్ను పోటుతో ప్రజల జీవితాలను బలి చేయొద్దు. రేపు ఎప్పుడు అసెంబ్లీ పెట్టినా నిషేధిత భూములపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నిలదీస్తుంది.. ప్రజలకు అండగా ఉంటుంది. ప్రజల ఆస్తులపై మీ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తామంటే పాతర వేస్తారు. ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్ పనిచేయట్లేదు... మీ జనతా గ్యారేజ్ తెలంగాణ భవన్ ఎప్పుడూ మీకోసం తెరిచే ఉంటుంది' అని హరీశ్ రావు పేర్కొన్నారు.

# పెన్షన్ కోసం వయోవృద్ధుల ఎదురుచూపు

## కొత్త ప్రకటనలో అవకాశం లేకపోవడంపై ఆందోళన

**హైదరాబాద్,ఆగస్ట్18(ఆర్ఎన్ఎ):** రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు నూతన చేయూత పింఛన్ల మంజూరుకు కసరత్తు ప్రారంభించి, అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు శ్రీకారం చుట్టింది. అయితే ఈ నిర్ణయం ఏళ్ల తరబడి పింఛన్ల కోసం నిరీక్షిస్తున్న వేలాదిమంది వయోవృద్ధులకు తీవ్ర నిరాశనే మిగిల్చింది. ప్రస్తుతం ఏడు రకాల పింఛన్లకు మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తుండగా, వృద్దాప్య పింఛన్లను ఈ జాబితాలో చేర్చకపోవడం తో వృద్ధుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. గతంలో వృద్దాప్య పింఛను వయోపరిమితిని తగ్గించినప్పటికీ అనేక మంది అర్హులకు అవకాశం దక్కలేదు. ఆన్‌లైన ఐడీలు ఓపెన్ కాకపోవడంతో వేలాది మంది అర్హులైన వృద్ధులు దరఖాస్తు చేసుకోలేకపోయారు. ప్రభుత్వం మారిన తర్వాతైనా తమకు అవకాశం వస్తుందని భావించిన వయోవృద్ధులకు ప్రస్తుతం మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వకపోవడంతో వారు ఇప్పటికీ ఎదురు చూస్తున్నారు.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం మొదటి విడతగా ఏడు కేటగిరీల వారికి మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, బీడీ కార్మికులు, పైలేరియా, తలసేమియా, డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు మాత్రమే ప్రాధాన్యం కల్పించారు.

కొత్త పింఛన్ల దరఖాస్తుకు రకరకాల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి చేయడంతో జిల్లాల్లోని తహసీల్ కార్యాలయాలు, మీసేవా కేంద్రాల వద్ద రద్దీ నెలకొంది. వితంతువులు భర్త మరణ ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి దివ్యాంగుల పింఛను రూ.4016, వితంతు, బీడీ, చేనేత, గీత కార్మికులకు రూ.2016 ప్రతినెలా అందిస్తున్నారు. వృద్దాప్య పింఛన్ల దరఖాస్తులకు అవకాశం కల్పించకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో నిర్వహించిన ప్రజాపాలన, మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసినప్పటికీ ఆ దరఖాస్తుదారులకు నేరుగా పింఛన్ ఇస్తారా లేక మళ్లీ కొత్తగా అప్లై చేసుకోవాలా? అనే అంశంపై స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో తీవ్ర అయోమయం నెలకొంది. అర్హులైన వారు ఈనెల 31లోపు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు లేదా వార్డు ఆఫీసర్లకు తమ దరఖాస్తులు సమర్పించాలని అధికారులు సూచిస్తున్నారు.

# పేదలకు భూమి పంపిణీ అత్యావశ్యకం

## టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే భూలక్ష్మి కింద ఎకరం పంపిణీ... పేదల భూములను లాక్కుంటూ పోతే చూస్తూ ఊరుకోం

## టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరిక

**హైదరాబాద్,ఆగస్ట్18(ఆర్ఎన్ఎ):** తాము అధికారంలోకి వస్తే 'భూలక్ష్మి' పేరుతో పేదలకు భూమి పంపిణీ చేస్తామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పేదల భూములను రేవంత్‌రెడ్డి లాక్కుంటే.. చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్.. టీఆర్ఎస్ కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పినా.. ఆచరణలో మాత్రం సామాజిక న్యాయం ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని భూమిలేని పేదలకు ఎకరం చొప్పున భూమి ఇచ్చేలా 'భూ లక్ష్మి పథకం' అమలు చేస్తామని ఆ పార్టీ అధినేత్రి కవిత ప్రకటించారు. రాష్ట్రంలో భూమి పంపిణీ అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భూమి కేవలం లావాదేవీల అంశంగా కనిపించవచ్చని, అయితే పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి జీవనాధారమని కవిత వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా అసైన్డ్ భూములనే తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం తీసుకుందని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సోదరులపై కూడా కవిత తీవ్ర ఆరోపణలు చేశారు.




వారి ఆధ్వర్యంలో భూ దోపిడీ జరుగుతోందని ఆరోపిస్తూ.. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలనను తీవ్రంగా విమర్శించారు. రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల ప్రభావం ప్రభుత్వంలో కొనసాగుతోందని ఆమె ఆరోపించారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి.. గత 31 నెలల్లో ఆ అంశాన్ని ఎందుకు పట్టించుకోలేదని కవిత ప్రశ్నించారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే ముందు కేబినెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ సలహాదారుల నియామకాల్లోనూ బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఒకే రోజు శివధర్‌రెడ్డి, వీహెచ్‌లను సలహాదారులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, అయితే ఇద్దరి వేతనాల్లో తేడా ఎందుకు ఉందని ప్రశ్నించారు. ఆర్టీఐ కమిషన్‌లో ఒక్క బీసీకి కూడా అవకాశం కల్పించలేదని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నియామకాల్లో సామాజిక న్యాయం పాటించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం కొనసాగుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కవిత సూచించారు.విజయశాంతి లాంటి ఉద్యమకారులను పక్కన పెట్టి.. మంత్రి పదవి ఇవ్వకుండా ఎమ్మెల్సీ పదవితో సరిపెట్టారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి చెప్పేది సామాజిక న్యాయం.. కానీ ఆచరణలో మాత్రం అటవికా న్యాయమని విమర్శించారు. అప్పర్ క్లాస్ మాట్లాడితే ఒక రకమైన చర్యలు.. లో క్లాస్ మాట్లాడితే మరో రకమైన చర్యలు తీసుకుంటారారా ఇదేనా రేవంత్‌రెడ్డి సామాజిక న్యాయం? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణలో రేవంత్ రాక్షస పాలన సాగుతోందని విమర్శించారు. రేవంత్ రెడ్డికి భూమి అంటే కమర్షియల్ ట్రాన్సాక్షన్‌గా మారిపోయిందని ధ్వజమెత్తారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో కూడా మూడు వేల ఎకరాల భూమిని పేదలకు ఇచ్చిందని.. ఆ తర్వాత ఆపేసిందని అన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న, అన్యాక్రాంతమైన భూములను సేకరించి పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కో కుటుంబానికి ఎకరం భూమి ఇవ్వడం సాధ్యమేనని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి - పదేపదే గతంలో జరిగిన విషయాలనే ప్రస్తావిస్తూ.. చేయాల్సిన పనులను పక్కన పెట్టకూడదని కవిత పేర్కొన్నారు.

# రోడ్డు పనుల్లో తవ్వుతుండగా రెండు శవాలు లభ్యం

**విశాఖపట్నం,ఆగస్ట్18(ఆర్ఎన్ఎ):** నగరంలోని షీలా నగర్‌లో రెండు మృతదేహాలు లభ్యమవడం తీవ్ర కలకలం రేపుతోంది. షీలానగర్ జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న షీలానగర్-సబ్బవరం పోర్టు కనెక్టివిటీ రోడ్డు పనుల్లో భాగంగా రెండు గుర్తుతెలియని శవాలు లభించాయి. మంగళవారం డంపర్ లారీలు మట్టి వేస్తుండగా కుప్పలో 2 శవాలు కనిపించాయి. దీంతో సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించగా.. వారు అక్కడకు చేరుకుని ఘటనా స్థలిని పరిశీలించారు. ఒకటి మహిళ మృతదేహం కాగా మరొకటి పురుషుడి మృతదేహంగా గుర్తించారు. రెండు మృతదేహాలూ పూర్తిగా డికంపోజ్ అయినట్లు తెలిపారు. అంతేకాకుండా.. మట్టిలో పాత తలగడలు, బొంతలు, పూలమాలలు, చెక్కలు లభ్యమయ్యాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రోడ్డు పనుల్లో భాగంగా ఉపయోగించిన మట్టి.. శ్మశానం నుంచి తీసుకొచ్చినట్లుగా అనుమానిస్తున్నామని ఏసీపీ శ్రీనివాసరావు వెల్లడించారు.

# వినాయకుని జన్మస్థలం... సందర్శించిన సంతానభాగ్యం



సొంతం భారత పురాణా, ఇతిహా సాల్లో ఆది దేవుడిగా పూజలందుకునే వినాయకుడి ప్రస్తావన లేకుండా ఏ ఘట్టం కూడా మొదలు కాదంటే అతిశయోక్తి కాదేమో. అయితే ఆది దంపతుల పుత్రుడైన ఆ పార్వతి తనయుడైన వినాయకుడి జన్మ వత్తాంతం గురించి చాలా మందికి తెలుసు. అయితే ఘటం జరిగిన ప్రాంతం మన దేశంలోని హిమాలయాల పర్వత ప్రాంతాల్లోనే ఉందనేది చాలా మందికి తెలియని విషయం. వినాయకుడు మొట్టికాయలు తిన్నది ఇక్కడే... ఇప్పుడిప్పుడే వినాయకుడు పుట్టిన ప్రాంతం పర్యాటక కేంద్రంగా, ప్రముఖ ట్రెక్కింగ్ స్పాట్ గా గుర్తింపు పొందుతున్న ఆ ప్రాంతానికి చేరుకోవాలంటే కొంత దూరం నడక తప్పదు. సముద్ర మాట్టానికి వేల అడుగుల ఎత్తులో ఉన్న ఈ ప్రాంతం అటు పుణ్యక్షేత్రంగానే కాకుండా ఆహ్లాదకరమైన వాతావరణానికి నిలయంగా ఉంది. ఇక వినాయకుడు పుట్టిన ప్రదేశం చుట్టూ అనేక దేవాలయాలు ఉన్నాయి. ఈ కథనంలో సదరు దేవాలయాల విశేషాలతో పాటు చుట్టు పక్కల ఉన్న ట్రెక్కింగ్ ప్రాంతాల గురించి తెలుసుకుందాం.

1. ఉత్తర కాశిలో... వినయకుడు పుట్టిన ప్రదేశం ఉత్తరకాశిలో ఉంది. ఉత్తరకాశి సముద్ర మట్టానికి 1158 మీటర్ల ఎత్తులోఉన్న ఒక అందమైన జిల్లా. తూర్పున చమోలి జిల్లా, ఉత్తరన హిమాచల్ ప్రదేశ్ మరియు టిబెట్ ఉంటాయి. ఈ ప్రదేశం హిందువులకు ఎంతో మతసంబంధ ప్రాముఖ్యత కలిగి ఉంది, మరియు 'నార్త్ కాశీ' అదే విధంగా 'టెంపుల్స్ టౌన్' అని పిలువబడుతుంది. అందుకే ఇక్కడకు శివభక్తులతో పాటు అఘోరాలు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. ఇక ఉత్తర కాశిలో ఆ దేవుడు జన్మించిన స్థలం గురించి తెలుసుకునే ముందు చుట్టు పక్కల ఉన్న ఆలయాలు, పర్యాటక ప్రాంతాలను గురించి తెలుసుకుందా.

2. గంగానది ఒడ్డున ఈ పరమ పవిత్ర నగర గంగానది ఒడ్డున ఉంటుంది. ఋషికేష్‌కు 172 కి.మీ. దూరంలో ఉంది. ఈ ప్రదేశం ప్రసిద్ధి మత సంబంధమైన ప్రాంతాలకు, గంగోత్రి మరియు యమునోత్రికి చేరువలో ఉంది. ఈ ప్రాంతంలో ప్రధానంగా ఉత్తర కురుస్, ఖసస్, కిరతాస్, కునిన్దాస్, తంగనస్ మరియు ప్రతంగనస్ వంటి తెగలకు చెందినవారు నివశిస్తుంటారు. దీంతో ఇక్కడ గిరిజన సంప్రదాయాలను మనం చూడవచ్చు.

3. విశ్వనాథ ఆలయం విశ్వనాథ ఆలయం, ఉత్తరకాశి ఉత్తరకాశిలో ఉన్న ఆలయాల్లో ప్రముఖ ఆల యం విశ్వనాథ ఆలయం. ఈ ఆలయం శివునికి అంకిత మివ్వబడింది. ఈ సన్నిధిలో భక్తులు నిత్యం మంత్రాలు పఠిస్తుంటారు. ఇక్కడ ప్రధాన ఆకర్షణ శివుని ఆయుధం త్రిశూలం. ఇది 26 అడుగుల ఎత్తు కలిగి ఉం టుంది. ఈ ఆలయం పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మికత తాండవిస్తుం టుంది. ఈ ప్రసిద్ధ ఆలయం ఉత్తరకాశికి 300మీ. దూరంలో స్థానికబస్సు స్టాండ్ సమీపంలో ఉంది.

4. రెండు ఘాట్ లు... మణికర్ణిక ఘాట్, ఉత్తరకాశి మణికర్ణిక ఘాట్ , ఉత్తర కాశి లో ముఖ్యమైన మత సంబంధ కేంద్రం. పురాణం ప్రకారం, ఉత్తర కాశి పట్టణం గొప్ప ఋషి జడా భారత మాత పశ్చా త్తప్తుడు అయిన ప్రదేశం. ఈ ప్రదేశం గురించి హిందూ మత పుస్తకం స్కంధ పురా ణంలో కేదార్ ఖండ్ లో వివరిం చబడింది. అందు వల్లే ఈ చోటును పరమ పవి త్రమైన స్థలంగా హిందు వులు భావించి ఎక్కువ సంఖ్యలో ఇక్కడకు వస్తుంటారు.

5. గంగోత్రి ఇక్కడే గంగోత్రి త్తరకాశి లో ఉన్న ప్రముఖ పుణ్య క్షేత్రం. ఇది సముద్ర మట్టానికి 3750 మీటర్ల ఎత్తున హిమాలయ పర్వత శ్రేణుల్లో ఉన్నది. ఈ ప్రాంతం మంచు పర్వతాలు, హిమా నీనదాలు, పొడవైన గట్లు, లోతైన సన్నని త్రోవలు, ఊర్ధ్వ శిఖరాలు మరియు సన్నని లోయలు కలిగి ఉంది. అదే విధంగా ఇక్కడ భగీరథి శిల, గంగోత్రి, ఉత్తరకాశి భగీరథి శిల అనేది గంగోత్రి యొక్క ప్రముఖ పర్యాటక ఆకర్షణ. ఈ రాతిశిల మీదే భగీరథ మహారాజు గంగా మాత గురించి తపస్సు చేశాడని పురాణాలు చెపుతున్నాయి.

6. సముద్ర మట్టానికి 3048 మీటర్ల ఎత్తులో... ఉత్తరకాశి దయార బుగ్యల్ అనే ప్రదేశం ఉత్తరకాశి లో సముద్రమట్టానికి 3048 మీటర్ల ఎత్తున ఉన్నది. భట్వారీ గా పిలువబడే ఈ ప్రాంతం ఉత్తరకాశి - గంగోత్రి రోడ్డు మీద ఉన్నది. ఇది ఒక గడ్డి మైదానం. ఇక్కడికి వాహనాల్లో చేరుకోవచ్చు లేకుంటే బసరు గ్రామం నుండి 8 కి. మీ. ట్రెక్కింగ్ చేసుకుంటూ కూడా చేరుకోవచ్చు. ట్రెక్కింగ్ చేసుకుంటూ వచ్చే యాత్రికులు మార్గ మధ్యలో శేశనాగ్ ఆలయాన్ని చూడవచ్చు.

7. రుద్రాభిషేకం... ఏకాదశ రుద్ర ఆలయం, గంగోత్రి, ఉత్తర కాశి ఏకాదశ రుద్ర ఆలయం గంగోత్రి లోని భగీరథి నది ఒడ్డున ఉన్నది. ఇక్కడ జరిగే పూజ ఎంతో ప్రశస్తిగాంచినది. శివుని 11 రుద్రాలకు జరిగే పూజ ఏకాదశ రుద్రాభిషేకం పూజ గా ఖ్యాతికెక్కింది. ఈ సమయంలో ఆ ప్రాంతం మొత్తం శివ శివ శంకర, భం..భం భోళేనాథ్ నాథ్, హరహర మహాదేవ నామ స్మరణలతో మర్మోగుతంది. అఘోరాలు ఈ రుద్రాభిషేకం జరపడానికే సుదూర ప్రాంతాలనుంచి ఇక్కడికి వస్తారు.



8. గంగోత్రి ఆలయం గంగోత్రి, ఉత్తరకాశి గంగోత్రి టెంపుల్ భగీరథి నది ఒడ్డున ఉన్నది. ఈ ఆలయం సముద్ర మట్టానికి 3200 మీ. ల ఎత్తున కలదు. ఈ టెంపుల్‌లో గంగా మాత విగ్రహం వుంటుంది. చలికాలంలో ఈ టెంపుల్ అధిక మంచు కారణంగా మూసివేస్తారు. ఆలయానికి సమీపం లో అనేక ఆశ్రమాలు కలవు. వీటిలో యాత్రికులు బస చేయవచ్చు. ఇక్కడికి దగ్గర్లోనే గ్యానేశ్వర దేవాలయం కూడా భగీరథి నది ఒడ్డున ఉన్నది. ఈ దేవాలయం లో చాలా మంది భక్తులు తమ వారి క్షేమం కోసం వచ్చి పూజలు, యగ్నాలు, వ్రతాలు చేస్తుంటారు.

9. నీటిలో మునిగి ఉన్న శివలింగం, గంగోత్రి, ఉత్తర కాశి నీటిలో మునిగి ఉన్న శివ లింగం, గంగోత్రి యొక్క పవిత్ర పర్యాటక ఆకర్షణ. ఈ సహజ శివలింగాన్ని, శీతాకాలంలో నీటి మట్టం తగ్గటం వలన, ఆ కాలంలో మాత్రమే చూడగలం. దీనిని జలమగ్న శివలింగం అని కూడా పిలుస్తారు.పురాణాలప్రకారం, శివుడు ఈప్రదేశంలోనేగంగను తన శిఖలో బంధిం చాడని చెపుతారు. అందువల్ల ఇక్కడ ఆపరమశివుడినిభక్తి శ్రద్ధలతో కొలిస్తే వ్యవ సాయరంగంలోని వారికిమేలుజరుగు తుందని చెబుతారు.

10. పాండవ గుఫా,గంగోత్రి,ఉత్తరకాశిపాండవగుఫా మహాభారత కాలం నాటిది.గొప్ప శివ భక్తులైన పాండవులు ఈ గుహలోనే ధ్యానం చేసేవారని పురాణాలలో పేర్కొన్నారు. గంగోత్రి నుండి యాత్రికులు ఇక్కడికి ట్రెక్కింగ్ ద్వారా మాత్రమే చేరుకుంటారు. ట్రెక్కింగ్ మార్గం ఒకటిన్నారాకిలోమీటరుఉంటుంది. చుట్టూ ఉన్న తెల్లని మంచుకొండలను చూస్తూ అలానడుచుకుంటూ వెళ్లడం మరిచిపోలేని అనుభూతిని ఇస్తుంది.

11. సూర్య కుండ్ మరియు గౌరీ కుండ్ గంగోత్రి, ఉత్తరకాశి సూర్య కుండ్ మరియు గౌరీ కుండ్ అనేవి గంగోత్రి లో ఉన్న రెండు చెరువుల పేర్లు. ఇవి ప్రధాన గంగోత్రి ఆలయానికి చేరువలో ఉన్నాయి. యాత్రికులు ఈచెరువుల్లో ప్రవహిస్తున్న నీటి సవ్వడుల నువింటూ ఆనందాన్ని ఆస్వాదిం చవచ్చు.ఇక్కడి జలాన్నితల పైవేసు కుంటే సర్వ పాపాలు పోతాయని చెబుతారు. ఇక్కడకు కూడా ట్రెక్కింగ్‌ద్వారాచేరుకోవలసి ఉంటుంది.

12. గంజ్ఞాని గంజ్ఞాని, గంగోత్రి లో ధ్యానం కు అనువైన ఆధ్యాత్మిక స్థలం. అందమైన పర్వతాలు, ఆహ్లాదకర వాతావరణం ఇక్కడి ప్రదేశ అందాల్ని మరింతగా పెంచాయి. సాధారణంగా ఇక్కడి రిషికుండ్ అనే నీటి కొలనులో స్నానాలు చేసిన తర్వాత గంగోత్రి ఆలయాన్ని సందర్శిస్తుంటారు భక్తులు. ఇక ఈ ఆధ్యాత్మిక స్థలంలో అఘోరాలు కొన్ని రోజుల పాటు ధ్యానంలో మునిగిపోతారు. కేవలం అఘోరాలే కాకుండా సాధారణ భక్తులు కూడా ఇక్కడ ధ్యానం చేస్తుంటారు.

13. యమునోత్రి... గంగోత్రి ఇవి రెండూ కూడా ఒకదానికొకటి 50 కి. మీ. దూరంలో ఉంటాయి. ఈ ప్రదేశంలోనే పవిత్ర యమునా నది పుట్టింది. సముద్రమట్టానికి 3293 మీటర్ల ఎత్తులో ఈ ప్రదేశం ఉన్నది. సాదారణంగా యమునోత్రి చేరుకోవాలంటే భక్తులు కాస్త అవస్థలు పడక తప్పదు. మార్గం అంతా కూడా అడవులతో నిండి ఉండి, ఎత్తుపల్లాలుగా ఉంటుంది. ట్రెక్కింగ్ చేయాలంటే ఒకరోజు పడుతుంది. గాడిదలు, గుర్రాలువంటి వాటిమీదప్రయాణించి భక్తులుయమునోత్రిని సందర్శిస్తుంటారు.

14. యమునోత్రి ఆలయం యమునోత్రి, ఉత్తరకాశి యమునోత్రి టెంపుల్ సముద్రమట్టానికి 3235 మీ.ల ఎత్తున కలదు. ఇక్కడ యమునా దేవి విగ్రహం వుంటుంది. దీనితో పాటు హిందూ దేముడు యమ ధర్మరాజు విగ్రహం కూడా వుంటుంది. ఇది చార్ ధామ్ గా చెప్పబడే నాలుగు టెంపుల్స్ లో ఒకటి. ఈ టెంపుల్ ద్వారాలు 'అక్షయ త ృతీయ' నాడు మాత్రమే తెరుస్తారు. దీంతో అక్షయ త ృతీయ నాటికి యాత్రికులు ఇక్కడకు వచ్చేలా తమ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు.

15. సూర్యకుండ్ యము నోత్రి సమీపంలోని ఒక వేడి నీటి బుగ్గ. ఈ స్ప్రింగ్ యొక్క వేడి నీరు ఆలయ ప్రసాదం తయారు చేసేందుకు అవసరమైన రైస్ మరియు ఆలు(ఉర్లగడ్డ)లు ఉడికిం చేందుకు ఉపయో గిస్తారు. మాత యము నోత్రి కి ప్రసాదం నైవేద్యం పెట్టిన తర్వాత దానిని భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేస్తారు. చుట్టూ మంచు పర్వతాల నడుమ వేడి నీటి బుగ్గ ఉండటం ఆ దేవి కటాక్షంవల్లే సాధ్యమయ్యిందని భక్తులు విశ్వసిస్తుంటారు.

16. బర్కోట్ సముద్రమట్టానికి సుమారు 1220 మీ.ల ఎత్తులో, యమునోత్రి కి 4 కి.మీ.ల దూరంలో కలదు. పర్యాటకులు ఇక్కడ నుండి బందర్ పూంచ్ పర్వత శిఖరాలతో పాటు యమునా నది, పచ్చటి ప్రదేశాలు, ఆపిల్ తోటలు చూడవచ్చు. యమునోత్రి వెళ్ళే వారికి ఇది ఒక పర్యాటక మజిలీగా వుంటుంది. ఇక యమునోత్రి ఆలయానికి సమీపంలో ఉన్న దివ్యశిల అనేది ఒక రాతి స్తంభం. ఈ దివ్య శిల ను భగవంతుని వెలుగు గా చెబు తారు. యమునోత్రి ఆలయానికి వెళ్ళేవారు ముందుగా ఈ దివ్య శిల ను పూజించి



# విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి... విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది**

**ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేశాం... గత పాలకులు టిమ్స్‌లకు కొబ్బరికాయలు కొట్టి వదిలేశారు**

**వచ్చే ఏడాదికల్లా ఉస్మానియా సహా అన్ని ఆస్పత్రులు ప్రారంభిస్తాం... కార్పోరేట్ స్థాయిలో ఆస్పత్రుల నిర్వహణ... సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఆగస్ట్18(ఆర్ఎన్ఎ):** తెలంగాణ ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత 32 నెలల్లో ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యాన్ని మరింత పెంచుతున్నామని తెలిపారు. తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని సీఎం అన్నారు. గత పాలకులు టిమ్స్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను మర్చిపోయారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో మూడు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగంగా చేపట్టామని తెలిపారు. అదే విధంగా వరంగల్‌లోనూ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభించే దిశగా ప్రణాళిక రూపొందించామని సీఎం వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందని తెలిపారు. ఆస్పత్రుల నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, మహిళా సంక్షేమంతో పాటు విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని, మన బిడ్డలను ప్రపంచంలోనే గొప్ప స్థానాల్లో చూడాలని నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం అన్నారు. నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ, జపాన్ దేశాల్లోనూ అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈరోజుల్లో ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది. అందుకే పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు టిమ్స్ ను ప్రారంభించుకున్నాం సీఎంఆర్ఎఫ్ కోసం రూ. 2526 కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటి వరకు రూ. 5226 కోట్లు పేదల ఆరోగ్యం కోసం ఖర్చు చేశాం. రెండేళ్లలో రూ.21,800 కోట్లు వైద్య ఆరోగ్య శాఖ కోసం ఖర్చు చేశాం. ఉస్మానియా ఆసుపత్రి శిథిలావస్థకు చేరితే,. పదేళ్ల అధికారంలో ఉన్నవాళ్లు కొత్త ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ప్రయత్నించలేదు. టిమ్స్ ఆసుపత్రులు, వరంగల్ ఆసుపత్రికి కేవలం టెంకాయకొట్టి వదిలేశారు మేం అధికారంలోకి వచ్చాక సనత్ నగర్, ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం వివరించారు. ఇవన్నీ పూర్తయితే 10 వేల పడకల ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయి.2027, డిసెంబర్ 9 వరకు ఉస్మానియా, ఎల్బీ నగర్, అల్వాల్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేస్తాం. ఒక్కో ఆసుపత్రికి ఒక్కో డైరెక్టర్ ను నియమించి పర్యవేక్షిస్తాం కార్పొరేట్ తరహాలో ఆసుపత్రుల నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లు ఉండేదుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తాం.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదనంగా సమయాన్ని కేటాయించే సూపర్ స్పెషాలిటీ వైద్యులకు ప్రోత్సహకాలను అందిచేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నానని అన్నారు. మేం టిమ్స్ ను ప్రారంభిస్తామని చెప్పగానే కొందరు పగటి వేషగాళ్లల్లా వచ్చి తిరిగి పోతున్నారు.కేటీఆర్ వచ్చి ఇది తామే కట్టామని చెప్పి వెళ్లారు. వెనక ఉన్న మెంటల్ హాస్పిటల్ కు వెళ్లి పేషంట్లకు టిమ్స్ లు కట్టింది నేనే నన్ను గుర్తుపట్టలేదా అని కేటీఆర్ అడిగాడట.అక్కడ ఉన్న రోగి ఊకో బిడ్డా నేను కూడా మొదట్లో అలాగే మాట్లాడేవాడిని.. రాను రాను వాడే తగ్గిపోతది అని చెప్పాడట.. మీరు కడితే పదేళ్లలో ప్రారంభించడానికి సమయం దొరకలేదా? మీ కుటుంబమే అధికారంలో వున్నప్పుడు ఎందుకు రిబ్బన్ కట్ చేయలేదు. మీరు ఎర్రవెల్లి, జన్వాడ, మొయినాబాద్, శంకర్ పల్లి ఫామ్ హౌసులు నిర్మించుకునేందుకు ఒక్క క్షణం కూడా ఆలస్యం కానివ్వలేదు. కానీ పేదలకు వైద్యం అందించే ఆసుపత్రులు పూర్తి చేయాలని ఆలోచన రాలేదా..ఇకనైనా ఆత్మ పరిశీలన చేసుకోండి.. నియోజకవర్గానికో పది, 20 కోట్లు ఖర్చు చేసి సేవ చేస్తే మీ పాపాలు కొంతైనా తగ్గుతాయని అన్నారు. కెసీఆర్, కేటీఆర్ 2034 వరకు మారకూడదని, ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా.వాళ్లు అబద్దాలు చెప్పడం మాననంత కాలం నేను ఇలాగే నిజాలు చెబుతూనే ఉంటానని అన్నారు. కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యనమదురు డ్రెయిన్ సామర్థ్యం పెంపు

**శాసనభలో మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి**

**అమరావతి, ఆగష్టు 18 (ఆర్ఎన్ఎ):** ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలతో సభ సోమవారం ప్రారంభం అయ్యింది. యనమదురు డ్రెయిన్ ఆధునీకరణ, కేశనపల్లి కెనాల్ ప్రాజెక్టు స్థితిపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చారు. గోదావరి పశ్చిమ డెల్టాలో యనమదురు డ్రెయిన్ ముఖ్యమైనదన్నారు. 23వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న యనమదురు డ్రెయిన్‌కు, సామర్థ్యానికి మించి వరద వస్తోందని తెలిపారు. యనమదురు డ్రెయిన్ సామర్థ్యాన్ని 30వేల క్యూసెక్కులకు పెంచడం, శిథిలావస్థకు చేరిన ఇన్‌లెట్లను పునర్నిర్మాణం చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. యనమదురు డ్రెయిన్‌లో 86 ఇన్‌లెట్లకు గానూ 70 ఇన్‌లెట్లు శిథిలావస్థకు చేరుకున్నాయని మంత్రి వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు విడతల్లో రూ.3.2 కోట్లు కేటాయించి,10 ఇన్‌లెట్లను పునర్నిర్మిస్తున్నామన్నారు. యనమదురు డ్రెయిన్ ఉప్పుటేరు ద్వారా సముద్రంలో కలుస్తున్నందున, ఉప్పుటేరును కూడా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. గోదావరి డెల్టాలోని కాలువలు, డ్రెయిన్‌ల ఆధునీకరణ కోసం రూ.14 కోట్లు కేటాయించి లైడార్ సర్వే పూర్తి చేసి, డీపీఆర్ తయారు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 36 ప్రాధాన్య ప్రాజెక్టులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇరిగేషన్ క్యాలెండర్‌ను విడుదల చేశారన్నారు. 6 ప్రాధాన్య ప్రాజెక్టులలో గోదావరి డెల్టా ఆధునికీకరణను కూడా చేర్చినట్లు నిమ్మల తెలిపారు. 2029 లోపు గోదావరి డెల్టా ఆధునీకరణ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. 2019-24 పాలనలో ఓఅండ్ఎంకు నిధులు కేటాయించకపోవడంతో పాటు.. డీసిల్టింగ్, లాకులు, షట్టర్లు, రోప్స్ రిపేర్ల వైపు కన్నెత్తి చూడలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో రెండేళ్లలోనే రూ.1100 కోట్లకు పైగా నిధులు కేటాయించి ఓఅండ్ఎం పనులను చేపట్టామన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో 2686 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కేసనపల్లి కెనాల్ ప్రాజెక్ట్‌కు అంచనాలు తయారు చేస్తున్నామన్నారు. కొబ్బరి పంట ఆధారిత గ్రామాల్లోకి సముద్రపునీరు చొచ్చుకు వస్తోందని, ప్రత్యామ్నాయంగా ఆయా గ్రామాలకు మంచినీరు అందించాలనే ఉద్దేశంతో రూ.50 కోట్లతో కేసనపల్లి కెనాల్ ప్రాజెక్టును ప్రతిపాదించామని అన్నారు. 2017-18 గత టీడీపీ పాలనలో జరిగిన డ్రెడ్జింగ్ పనులు మినహా, గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో ఒక్క రూపాయి పని కూడా జరుగలేదని తెలిపారు. డ్రైన్ ద్వారా సముద్రపు నీరు రావడంతో వేలాది ఎకరాల్లో రైతులు కొబ్బరి పంట నష్టపోయారని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, శంఖరగుప్తం డ్రైన్ సమస్యను రైతులు, నాయకులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఇరిగేషన్ నిపుణులతో ప్రత్యక్షంగా పరిశీలించి, మరో రెండు సార్లు సమీక్షలు జరిపి రూ.21 కోట్ల నిధులను విడుదల చేశామని చెప్పారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషితో ఆర్థిక శాఖ నుంచి నిధులు సాధించి, పనులు చేపట్టామన్నారు. శంఖరగుప్తం డ్రెయిన్ పనులు 25 శాతం పూర్తవ్వగా, మే-2027 నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# మున్సిపల్ చట్టసవరణకు ఎపి అసెంబ్లీ ఆమోదం

**స్వల్ప చర్చ అనంతరం ఆమోదించిన సభ**

**అమరావతి,ఆగస్టు18(ఆర్ఎన్ఎ):** ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల మూడో సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. మంత్రి నారాయణ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టగా.. స్వల్ప చర్చ అనంతరం సభ ఆమోదించింది. ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేయడంతో పాటు, మున్సిపల్ రికార్డుల్లో యజమాని పేరు మార్పు ప్రక్రియను వేగవంతం చేసేలా ప్రభుత్వం ఈ సవరణలు చేసింది. ప్రస్తుతం ఆస్తి రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత మున్సిపాలిటీల్లో యజమాని పేరు నమోదు కోసం విడిగా మ్యుటేషన్ ప్రక్రియ చేపట్టాల్సి వస్తోంది. ఇకపై రిజిస్ట్రేషన్ జరిగే సమయంలోనే మున్సిపల్ రికార్డుల్లోనూ యజమాని పేరు ఆటోమేటిక్‌గా మారేలా వ్యవస్థను అనుసంధానం చేయనున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ ఫీజు చెల్లించేలా చట్టంలో మార్పులు చేశారు. అలాగే కార్పొరేషన్లు, గ్రేడ్‌ల వారీగా ఉన్న మున్సిపాలిటీల్లో మ్యుటేషన్‌కు ఏకీకృత ఫీజులు అమలు చేసేలా సవరణలు తీసుకొచ్చారు. దీంతో ఆస్తుల బదలాయింపు ప్రక్రియ మరింత సులభంగా, వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంది.

# మత్స్యకారుల బోటు కోసం ఆరా

**13న రావాల్సి ఉండగా ఆచూకీ దక్కని వైనం**

**కోనసీమ,ఆగస్టు18(ఆర్ఎన్ఎ):** చేపల వేటకు వెళ్లి తిరిగి రాని మత్స్యకారుల బోటు కోసం కోనసీమ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. అల్లవరం మండలం ఓడలరేవు ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు చెందిన బోటు ఈ నెల 3న చేపల వేటకు వెళ్లినట్లు జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. అయితే ఈ నెల 13న తిరిగి ఓడలరేవుకు చేరుకోవాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు బోటు తిరిగి రాలేదని వెల్లడించారు. బోటులో మొత్తం 8 మంది మత్స్యకారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బోటులో 15 రోజులకు సరిపడా రేషన్, 1,000 లీటర్ల డీజిల్ ఉన్నట్లు ప్రాథమిక సమాచారం మేరకు తెలుస్తోంది. బోటు విశాఖపట్నం, పారాదీప్ తీర ప్రాంతాల వైపు వెళ్లినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. మత్స్యకారులను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు అధికారులు ప్రయత్నించినప్పటికీ వారి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. వెంటనే ఈ విషయాన్ని ఇండియన్ కోస్ట్‌గార్డ్ దృష్టికి తీసుకెళ్లి, గాలింపు, రక్షణ చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే, జిల్లా ఎస్పీ రాహుల్ మీనాతో సమన్వయం చేసుకుని మత్స్యకారుల ఆచూకీ కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

# సవరణ బిల్లుతో పురపాలక వ్యవస్థలో పారదర్శకత... : ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం, ఆగష్టు 18 (ఆర్ఎన్ఏ):** పురపాలక సంఘాల్లో ఆస్తుల బదలాయింపు, పన్నుల విధానంలో పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొచ్చిన సవరణ బిల్లును తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ శాసనసభలో స్వాగతించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సోమవారం పురపాలక సవరణ బిల్లుపై చర్చలో ఎమ్మెల్యే మాట్లాడారు.ఈ బిల్లు ద్వారా ప్రజలకు మరింత సులభతరమైన, పారదర్శకమైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు.ఆస్తి కొనుగోలు చేసిన వ్యక్తి ఆస్తి మార్పు కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, రిజిస్ట్రేషన్ కు సంబంధిత ఫీజు చెల్లించిన వెంటనే ఆస్తి బదలాయింపు ప్రక్రియ పూర్తయ్యే అవకాశం కల్పించడం ప్రభుత్వానికి ఘనతగా ఆయన అభివర్ణించారు.ఇప్పటివరకు వివిధ పురపాలక సంఘాల్లో వేర్వేరు మ్యూటేషన్ ఛార్జీలు ఉండేవని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన ఫీజులు అమలు చేయడం మంచి నిర్ణయమని శ్రీనివాస్ అన్నారు. దీనివల్ల ప్రజలపై అనవసరమైన భారాలు తగ్గడంతో పాటు, విధానంలో ఏకరూపత ఏర్పడుతుందని తెలిపారు.అలాగే గతంలో పన్నుల విధింపులో అధికారుల విచక్షణకు అవకాశం ఉండేదని, దీనివల్ల కొన్ని సందర్భాల్లో అవకతవకలకు ఆస్కారం ఏర్పడే పరిస్థితి ఉండేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ విలువ ఆధారంగా పన్నులు విధించే విధానం తీసుకురావడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని

# విజయవాడ రైల్వేలో ఉద్యోగాల పేరుతో భారీ మోసం

### : సీబీఐకి బాధితుల ఫిర్యాదు!



**విజయవాడ , ఆగస్టు 18( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** రైల్వే శాఖలో ఉద్యోగాల పేరుతో అమాయక నిరుద్యోగులను దళారులు నిలువునా ముంచుతున్నారు. శాశ్వత కొలువులే కాకుండా, తాత్కాలిక మరియు కాంట్రాక్ట్ పోస్టులను ఆసరాగా చేసుకుని పెద్ద ఎత్తున వసూళ్ల దందా సాగిస్తున్నట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) కార్యాలయం కేంద్రంగా ఈ అక్రమ వ్యవహారం నడిచినట్లు తెలుస్తోంది.రైల్వే రన్నింగ్ రూమ్‌లు, ఈటీసీసీ, వాట్ మెస్సులు, బెడ్‌రోల్ కాంట్రాక్టులు, హౌస్‌కీపింగ్, గతిశక్తి ప్రాజెక్టులు, ఆర్‌వీఎన్ఎల్ వంటి కీలక విభాగాల్లో ఒప్పంద పోస్టుల పేరుతో ఈ వల విసిరారు. ఇటీవల జరిగిన సీబీఐ దాడుల నేపథ్యంలో ఈ బాగోతం బయటపడగా, బాధితులు నేరుగా సీబీఐ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం స్థానికంగా సంచలనం సృష్టించింది. నిరుద్యోగుల ఆశలను క్యాష్ చేసుకుంటున్న ఈ కేటుగాళ్ల నెట్‌వర్క్‌పై అధికారులు తీవ్ర దర్యాప్తు చేస్తున్నారు.

# విజయవాడ లాడ్జిలో వ్యక్తి దారుణ హత్య

### : ముగ్గురు నిందితుల పరారీ




**విజయవాడ , ఆగస్టు 18( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలోని ఓ ప్రైవేటు లాడ్జిలో తమిళనాడుకు చెందిన వ్యక్తి రక్తపు మడుగులో శవమై కనిపించడం తీవ్ర కలకలం రేపింది.పోలీసుల కథనం ప్రకారం, ఈ నెల 16న (ఆదివారం) తెల్లవారుజామున సుమారు 35 నుండి 40 ఏళ్ల వయస్సున్న నలుగురు వ్యక్తులు లాడ్జికి వచ్చి ఒకే గదిని అద్దెకు తీసుకున్నారు. అయితే సోమవారం ఉదయం 6 గంటల సమయంలో వారిలో ముగ్గురు వ్యక్తులు గది ఖాళీ చేస్తున్నామని రిసెప్షన్‌లో చెప్పి బిల్లు చెల్లించి హడావుడిగా వెళ్లిపోయారు.అనంతరం గదిని శుభ్రం చేయడానికి లాడ్జి ఆపరేటర్ మధు సిబ్బందితో కలిసి వెళ్లగా, మిగిలిన ఒక వ్యక్తి రక్తపు మడుగులో దారుణంగా హత్యకు గురై పడి ఉన్నాడు. ఐడీ కార్డుల ఆధారంగా మృతుడు తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆ ముగ్గురే ఈ దారుణానికి ఒడిగట్టి పారిపోయినట్లు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి, పరారైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# జర్మనీలో నర్సింగ్ కొలువులు.. నెలకు రూ.2.75 లక్షలు వేతనం



**మార్కాపురం ఆగస్టు 18( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువతకు జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం. కంచిబాబు తెలిపారు. ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులో నిర్వహించే 'జర్మనీ జాబ్ ఆపర్చునిటీ ప్రోగ్రామ్' ద్వారా ఎంపికైన అభ్యర్థులకు జర్మన్ భాషలో బి-2 స్థాయి వరకు శిక్షణతో పాటు అవసరమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగి, కనీసం బీఎస్సీ నర్సింగ్, ఏఎన్ఎం అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. శిక్షణ వ్యవధి 8 నుంచి 10 నెలలు ఉంటుందని, ఉద్యోగం లభించిన అనంతరం నెలకు సుమారు రూ.2.75 లక్షల నుంచి రూ.3.30 లక్షల వరకు వేతనం పొందే అవకాశం ఉందని కాంచిబాబు తెలిపారు. మరిన్ని వివరాలకు హ్జూం://ఖుఐజూబఅఝఎ.ఖజూ.న్రశీజ.అఅ/ లేదా 80088-22821 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# కమనీయంగా భద్రకాళి సమేత వీరభద్రుడి కల్యాణోత్సవం



**విడపనకల్లు ఆగస్టు 18( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** అనంతపురం జిల్లా విడపనకల్లు మండలం ఉండబండ శ్రీభద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వీరభద్ర స్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవానికి పలువురు దాతలు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ మండపంలో శ్రీభద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి కల్యాణాన్ని వేద పండితులు కమనీయంగా జరిపారు. కల్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి కళ్యాణోత్సవాన్ని తిలకించారు.

# నరసరావుపేట లో భారీ అగ్నిప్రమాదం




**నరసరావుపేట ఆగస్టు 18( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. పట్టణంలోని వినుకొండ రోడ్డులో ఎన్ ఎస్ బి కార్ డెకార్స్ లో షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన మంటలు పెద్ద అగ్ని ప్రమాదానికి దారితీశయి. షెడ్ లో ఉన్న ఖరీదైన కార్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. పెద్ద ఎత్తున ఎగసిపడిన మంటలతో ఆ ప్రాంతమంతా నల్లని పొగతో కారు మబ్బులు చుట్టుకున్నాయి. అంతటితో ఆగక పక్కనే ఉన్న ఓ బిర్యాని హోటల్కు వ్యాపించాయి. ఆ ప్రాంతమంతా ఆహాకారాలతో ప్రజలు బితిల్లారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. కాగా కరెంటు షార్ట్ సర్క్యూట్ తో మంటలు వ్యాపించలేదని షెడ్డులో వెల్డింగ్ పనులు నిర్వహిస్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఏ మేరకు ఆస్తి నష్టం జరిగిందో తెలియాల్సి ఉంది.

# పేదలకు ఉచిత వైద్య సేవలు.!

### ఈ నెల 23న ఉచిత వైద్య శిబిరం.



**మచిలీపట్నం ఆగస్టు 18( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఈ నెల 23వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు మచిలీపట్నంలోని సాయిబాబా గుడి సమీపంలోని సేవ్ హాస్పిటల్ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు బి.ఆర్. ఆంజనేయులు తెలిపారు. కీర్తిశేషులు వంగవీటి మోహనరంగా ఆశయాలను కొనసాగిస్తూ, ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ శిబిరాన్ని శ్రీమతి వంగవీటి ఆశా కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు తెలిపారు. శిబిరంలో పేదలకు గుండె పరీక్షలు, మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, దంత పరీక్షలు, కంటి పరీక్షలు తదితర వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జాతీయ ఆర్ఎంపీ, పీఎంపీ సంఘాల సమైక్య వ్యవస్థాపక అధ్యక్షులు, గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొండిశెట్టి సురేష్‌బాబు తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతో వారికి అవసరమైన వైద్య పరీక్షలను ప్రత్యేకంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన వైద్య సలహాలు పొందేలా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన వారికి వైద్య సూచనలు అందించనున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు వైద్య ఖర్చుల భారం తగ్గించి, వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టామని డా. కొండిశెట్టి సురేష్‌బాబు పేర్కొన్నారు. వంగవీటి ఆశా కిరణ్ సూచనలు, ఆశయాలకు అనుగుణంగా నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఉచిత వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు అరెస్టు



**బద్వేల్ఆగస్టు 18( నేటి మనదేశమ్ ప్రతినిధి) :**వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న ఐదు గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. బద్వేల్ నేషనల్ హైవే మార్గంలో తనిఖీలు చేస్తుండగా నిందితులను పోలీసులు గుర్తించి అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 1.26 లక్షలు విలువైన 21 కేజీలు గంజాయి, వేయింగ్ మిషన్, రూ.6000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు బద్వేలు పట్టణ పోలీసులు తెలిపారు. పట్టుబడిన నిందితులు బద్వేలు మార్తమ్మ నగర్‌తో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాకు చెందినవారిగా పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లతో సామాజిక న్యాయం

### శాసనసభలో ప్రసంగించిన నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట ఆగస్టు 18( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల్లో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మంగళవారం బీసీ రిజర్వేషన్ల బిల్లుపై మాట్లాడారు. బీసీ వర్గాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించే దిశగా 34 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.సభలో ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు బీసీ వర్గాల పరిస్థితి, ఆ తర్వాత ఆయా వర్గాల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలను రాజకీయంగా బలోపేతం చేయడంలో దివంగత నందమూరి తారక రామారావు కీలక పాత్ర పోషించారని తెలిపారు. బీసీలకు రాజకీయ హక్కులు, ప్రాతినిధ్యం కల్పించేందుకు ఎన్టీఆర్ చేసిన కృషిని ఆయన గుర్తు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల ఆర్థికాభివృద్ధికి అండగా నిలిచారని అరవిందబాబు పేర్కొన్నారు. బీసీ వర్గాలు సమాజంలో గౌరవంగా, ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు.తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ నరసరావుపేట నియోజకవర్గంలో 2019లో టీడీపీ తరపున పోటీ చేసి ఓడిపోయినప్పటికీ ప్రజల విశ్వాసం పొందేందుకు ఐదేళ్ల పాటు నిరంతరం పోరాటం చేశానని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలపై సుమారు 300 నుంచి 400 వరకు ఉద్యమాలు నిర్వహించానని సభకు వివరించారు. ఆ సమయంలో చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ తనకు అండగా నిలిచి ధైర్యం కల్పించారని చెప్పారు. 2024 ఎన్నికల్లో నరసరావుపేట నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరేయడానికి తనకు అవకాశం కల్పించినందుకు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా కూటమి విజయానికి కీలకంగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజలు కులం, మతం, డబ్బు కంటే నమ్మకానికి ప్రాధాన్యం ఇస్తారని, ప్రజల విశ్వాసాన్ని సంపాదించడమే తన రాజకీయ లక్ష్యంగా ఐదేళ్లు పనిచేశానని అరవిందబాబు అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు.

# 'సర్' ప్రక్రియలో ఎటువంటి లోపాలకు తావుండొద్దు: కలెక్టర్



**విజయనగరం ఆగస్టు 18( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా డెంకాడ మండల తహసీల్దార్ కార్యాలయం, పెదతాడివాడ సచివాలయాన్ని కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం పరిధిలోని నాలుగు పోలింగ్ స్టేషన్ల పరిధిలో జారీ చేసిన నోటీసులకు సంబంధించి నిర్వహిస్తున్న హియరింగ్ ప్రక్రియను పరిశీలించారు. హియరింగ్‌కు హాజరైన వ్యక్తులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి అభ్యంతరాలు, వివరాలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులు, సిబ్బందితో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిశీలించారు. నిబంధనల మేరకు హియరింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించిన అనంతరం త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సర్ ప్రక్రియలో ఎటువంటి లోపాలకు తావులేకుండా, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.

# తాడిపత్రిలో భారీగా గోవా మద్యం పట్టివేత



**తాడిపత్రి ఆగస్టు 18( నేటి మనదేశమ్ ప్రతినిధి) :**అనంతపురం జిల్లా తాడిపత్రిలో భారీగా గోవా మద్యం పట్టుబడింది. గోవా నుంచి తాడిపత్రికి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. తాడిపత్రి రైల్వే స్టేషన్ ఫ్లైఓవర్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న లారీని పోలీసులు తనిఖీ చేశారు. లారీ క్యాబిన్ వెనుక భాగంలో కింద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాక్స్‌ను గుర్తించిన పోలీసులు.. అందులో భారీగా మద్యం బాటిళ్లు ఉన్నట్లు గుర్తించారు. దాదాపు 400 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. లారీకి రెండు నంబర్ ప్లేట్లు ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. ఒకటి కర్ణాటక రాష్ట్రానికి చెందిన నంబర్ ప్లేట్ కాగా.. మరోటి ఏపీ నంబర్ ప్లేట్ ఉన్నట్లు గుర్తించారు. తాడిపత్రి పట్టణ సీఐ ఆరోహణరావు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టి లారీతో పాటు మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం రవాణా వెనుక ఎవరెవరు ఉన్నారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను గుర్తించేందుకు పోలీసులు ఆరా తీస్తున్నారు.

# పీ4 కార్యక్రమాల ద్వారా సేవా కార్యక్రమాల విస్తృతి



**పాయకరావుపేట ఆగస్టు 18( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** హోమ్ మినిస్టర్ శ్రీమతి వంగలపూడి అనిత నాయకత్వం, మార్గదర్శకత్వంలో ఆగస్టు 2025 -- ఆగస్టు 2026 వరకు నాలుగు మండలాల్లో విస్తృత సేవా కార్యక్రమాలు పాయకరావుపేట నియోజకవర్గంలో హోమ్ మినిస్టర్ శ్రీమతి వంగలపూడి అనిత నాయకత్వం, మార్గదర్శకత్వంలో పీ4 కార్యక్రమం ద్వారా ఏడాది కాలంగా అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు కొనసాగు తున్నాయి. ఆగస్టు 2025 నుంచి ఆగస్టు 2026 వరకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని వివిధ గ్రామాల్లో విద్య, వైద్యం, మౌలిక వసతులు, సామాజిక సేవలకు ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలను చేపట్టారు. ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వ యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, జూ= సంస్థలు, దాతలు, సేవా సంస్థలను సమన్వయం చేస్తూ హోమ్ మినిస్టర్ శ్రీమతి వంగలపూడి అనిత గారి ప్రజా సేవా దృక్పథానికి అనుగుణంగా పీ4 కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో యంగ్ ప్రొఫెషనల్ మోరంపూడి జయరాం ప్రత్యేక చొరవ చూపుతున్నారు. పాయకరావు పేట టౌన్‌లోని పీహెచ్ వాడ, బృందావనం ఎంపీయూపీ పాఠశాలల్లో ఎముఎష్ట్ర టశీతీ జప్తుఅస్త్రవ సంస్థ సహకారంతో స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేశారు.

హోమ్ మినిస్టర్ శ్రీమతి వంగలపూడి అనిత గారు విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాలకు అనుగుణంగా, ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి ఈ స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు ఉపయోగపడుతున్నాయి.

నక్కపల్లి మండలం

Hetero Group of Companies CSR నిధుల ద్వారా, మార్గదర్శి సానే కుళ్లయి రెడ్డి సహకారంతో పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపట్టారు. నక్కపల్లిలో మార్కెట్ యార్డులో 40 షెడ్లు, ఉపమాకలో 200 మీటర్ల సీసీ రోడ్డు, ఎన్. నర్సాపురంలో కమ్యూనిటీ హాల్, చిన్నతీనార్లలో 400 మీటర్ల సీసీ రోడ్డు, కొరుప్రోలులోని శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకారం అందించారు. దేవవరం, ఎన్. నర్సాపురం, రాజయ్యపేట గ్రామాల్లోని పాఠశాలలకు Teach for Changవ సంస్థ ద్వారా స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేశారు. వెంపాడులో మార్గదర్శి, ఉషా ప్రైమ్ హాస్పిటల్ సహకారంతో చిలుకూరి అవినాష్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. నాయంపూడిలో మార్గదర్శి రెడ్డి వరహాలబాబు సహకారంతో పాఠశాలకు ఇనుప బీరువా అందించారు. అలాగే నక్కపల్లి ఎంపీయూపీ పాఠశాలకు మార్గదర్శి వేగి సత్యనారాయణ సహకారంతో మల్టీ కలర్ ప్రింటర్ పంపిణీ చేశారు.

ఎస్. రాయవరం మండలం

ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం గ్రామంలో కర్రి దుర్గారావు కుటుంబానికి మార్గదర్శి గుర్రం వెంకట రామకృష్ణ సహకారంతో దంత వైద్యం చేయించారు. అదేవిధంగా ఎస్. రాయవరం, దార్లపూడి, కొరుప్రోలు, రేవుపోలవరం, వమ్మవరం గ్రామాల్లోని ఎంపీయూపీ పాఠశాలల్లో ఎముఎష్ట్ర టశీతీ జప్తుఅస్త్రవ సంస్థ ద్వారా ఐదు స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేశారు.

దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యా వసతులు అందుబాటులోకి వచ్చాయి.

కోటవురట్ల మండలం

కోటవురట్ల మండలం పాములవాక గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు మార్గదర్శి అట్లూరి రమేష్ సహకారంతో స్టెయిన్‌లెస్ స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు.

త్వరలో మరిన్ని సేవా కార్యక్రమాలు

పీ4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించగా, హోమ్ మినిస్టర్ శ్రీమతి వంగలపూడి అనిత ప్రోత్సాహంతో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలను చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఒక స్వచ్ఛంద సంస్థ (బీ+ూ) సహకారంతో నియోజకవర్గంలోని 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డైరీల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.


అలాగే నియోజకవర్గం లో ఉన్న గర్భిణి మహిళలకు పోషక ఆహారం ( డ్రై ఫ్రూట్స్ పంపిణీ, ) ఎంపీయూపీ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు భోజనం తినడానికి కంచాలు, గ్లాసుల పంపిణీ వంటి కార్యక్రమాలను చేపట్టనున్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని నాలుగు భవితా కేంద్రాలకు అవసరమైన వివిధ రకాల కిట్లు, సామగ్రిని అందించే కార్యక్రమం కూడా త్వరలో నిర్వహించనున్నారు.

ప్రజా సేవే లక్ష్యంగా... హోమ్ మినిస్టర్ అనిత మార్గదర్శకత్వంలో మరిన్ని కార్యక్రమాలు

ప్రజలకు అండగా నిలవడం, విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం, అవసరమైన కుటుంబాలకు వైద్య సహాయం అందించడం వంటి లక్ష్యాలతో పీ4 కార్యక్రమం ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. హోమ్ మినిస్టర్ శ్రీమతి వంగలపూడి అనిత ప్రజా సేవా దృక్పథం, నిరంతర మార్గదర్శకత్వం, ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ ఈ కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తోంది. ఆమె మార్గదర్శకత్వంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను గుర్తించి, వివిధ సంస్థలు, జూ= సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలను సమన్వయం చేస్తూ మోరంపూడి జయరాం ప్రత్యేక చొరవతో సేవా కార్యక్రమాలను విస్తరిస్తున్నారు. ఒక సంవత్సరం కాలంలో పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పీ4 కార్యక్రమం ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగకరంగా నిలుస్తూ, విద్య, వైద్యం, మౌలిక వసతులు, సామాజిక సేవా రంగాల్లో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడుతు న్నాయి. ప్రజల అవసరాలను గుర్తించడం -- అవసరమైన సహకారాన్ని సమకూర్చడం -- సేవలను ప్రజల వద్దకు చేర్చడం" అనే లక్ష్యంతో, హోమ్ మినిస్టర్ శ్రీమతి వంగలపూడి అనిత మార్గదర్శకత్వంలో పీ4 కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లే దిశగా యంగ్ ప్రొఫెషనల్ శ్రీ మోరంపూడి జయరాం కృషి చేస్తున్నారు

# అక్టోబర్ 2న రానున్న సందీప్ కిషన్ సిగ్మా




కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు సీఎం విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ హీస్ట్ డ్రామా 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక విడుదల తేదీని ప్రకటించారు. గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన సరికొత్త పోస్టర్‌లో సందీప్ కిషన్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ఇంటెన్స్ లుక్‌లో కనికట్టు చేస్తున్నారు. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, నూతన దర్శకుడి ప్రతిభకు తగ్గట్టుగా భారీ తారాగణం ఈ సినిమాలో భాగమైంది. ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు రాజు సుందరం, వర్సటైల్ యాక్టర్ సంపత్ రాజ్, శివ్ పండిట్, అన్బు దాసన్, యోగ్ జాపీ, షీలా రాజ్‌కుమార్ మరియు కిరణ్ కొండ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ ఈ సినిమాకు అదిరిపోయే సంగీతం అందిస్తుండగా, కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు మరియు ప్రవీణ్ కేఎల్ ఎడిటింగ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా విడుదల తేదీ ఖరారు కావడంతో, రాబోయే రోజుల్లో టీజర్, పాటలతో పాటు ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇకపోతే ఈ సినిమాలో అగ్ర కథానాయకుడు రామ్ చరణ్ అతిథి పాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ సినిమాలో 'మ్లలెపూల పల్లకి బంగారు పల్లకి' అంటూ సాగే పాటలో రామ్ చరణ్ అయ్యప్ప మాలధారణలో కనిపిస్తారని.. కొన్ని పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వీటిపై రామ్‌చరణ్ టీమ్ తాజాగా స్పందించింది. అవి రూమర్స్ అంటూ ఖండించింది. అసత్యాలను ప్రచారం చేయొద్దని విజ్ఞప్తి చేసింది.

## డిసి చిత్రంపై అల్లు అర్జున్ ప్రశంసలు




తమిళ చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టిస్తున్న 'డీసీ' చిత్రంపై టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రశంసలు కురిపించారు. ఇప్పటికే రూ.85 కోట్ల వసూళ్లను సాధించి, రూ.100 కోట్ల క్లబ్ దిశగా దూసుకెళ్తున్న ఈ సినిమాపై ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. 'ఈ సినిమా ఒక అద్భుతమైన తమిళ క్లాసిక్ అని, సినిమాను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా చూడాల్సిన చిత్రమని ఆయన కొనియాడారు. ఈ చిత్రాన్ని అర్థం చేసుకోగలిగే వారికి ఇది ఒక కవితలా ఉంటుందని' బన్నీ అభివర్ణించారు. ఇక దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ మేకింగ్ స్టైల్‌కు తాను ఫిదా అయ్యానని తెలుపుతూ, చిత్ర బృందం మొత్తానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ సినిమాకు ప్రాణం పోసిన సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ పనితీరును అబ్సల్యూట్ మాస్టర్ బూస్టర్‌గా బన్నీ అభివర్ణించారు. సాంకేతికంగా కూడా ఈ చిత్రం అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కిందని ఆయన పేర్కొన్నారు. నటీనటుల విషయానికి వస్తే, వామికా గబ్బి నటన అద్భుతమని మెచ్చుకుంటూనే, ప్రధాన పాత్రలో హీరోగా నటించిన దర్శకుడు లోకేష్ కనగరాజ్ నటనను కూడా ప్రత్యేకంగా ప్రశంసించారు. తన మిత్రుడు లోకేష్ కనగరాజ్ తనకు ఎల్లప్పుడూ ఒక గొప్ప మద్దతుగా ఉంటారని అల్లు అర్జున్ సంతోషం వ్యక్తం చేశారు. విడుదలైన కొద్ది కాలంలోనే బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతూ, సినీ వర్గాల్లో 'డీసీ' మూవీ హాట్ టాపిక్‌గా మారింది.

## ఇరుముడికి యూ/ఎ సర్టిఫికెట్
### రామ్‌చరణ్ గెస్ట్ రోల్ ప్రచారాలను ఖండించిన టీమ్




టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా సంచలన చిత్రం 'ఇరుముడి' థియేట్రికల్ విడుదలకు సర్వం సిద్ధం చేసుకుంది. దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా 'యు/ఎ' సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అలాగే సినిమా రన్‌టైమ్‌ను రెండు గంటల ఇరవై ఐదు నిమిషాల నిడివితో లాక్ చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన, సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. మధ్యతరగతి కుటుంబసభ్యుడిగా, కూతురు పాత్రలో నటించిన బేబీ నక్షత్రాతో ఆయన సాగే అనుబంధం ఈ సినిమాకు ప్రధాన భావోద్వేగ బలంగా నిలవనుంది. ముఖ్యంగా ఆల్కహాల్ వ్యసనంతో పోరాడే ఒక మధ్యతరగతి వ్యక్తి జీవితం, భవిష్యత్తులో అయ్యప్ప దీక్షను స్వీకరించి మాల ధరించిన తర్వాత ఎలాంటి ఆధ్యాత్మిక పరివర్తన చెందుతుందనే కోణంలో ఈ కథ సాగనుంది. గ్రామీణ వాతావరణం, సహజసిద్ధమైన లొకేషన్లు మరియు ఏజెన్సీ ప్రాంతాల నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని, ఇది ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని పంచుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, అజయ్ ఘోష్, స్వసిక తదితరులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఆగస్టు 21వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.

## సంక్రాంతి బరిలో మెగా 158 మూవీ




మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం మెగా158 నుంచి సినీ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రాన్ని సంక్రాంతి 2027 కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అనుకున్న ప్లాన్ ప్రకారం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే దాదాపు 40 రోజుల చిత్రీకరణ విజయవంతంగా పూర్తయింది. సినిమాకు సంబంధించి ఫస్ట్ హాఫ్ ఎడిటింగ్ దాదాపు పూర్తయి లాక్ అయినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బడ్జెట్‌తో ఈ విజువల్ స్పెక్టాకిల్‌ను నిర్మిస్తోంది. మెగాస్టార్ పుట్టినరోజైన ఆగస్ట్ 22న సినిమా నుంచి అదిరిపోయే అఫీషియల్ అప్‌డేట్ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. బాబీ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద భారీ అంచనాలు ఉన్నాయి. మన శంకర వరప్రసాద్ గారు లాంటి బ్లాక్ బస్టర్, వాల్తేరు వీరయ్య లాంటి కాంబో కావడంతో ఈ సినిమా మీద కూడా ముందు నుంచి అందరి ఫోకస్ ఉంది. ఇప్పటికే సంక్రాంతికి అనిల్ రావిపూడి వెంకటేష్ కళ్యాణ్ రామ్ సినిమా. రవితేజ శ్రీవిష్ణు ఎంటర్‌టైనర్, శర్వానంద్- శ్రీనువైట్ల కాంబో చిత్రం, ప్రశాంత్ వర్మ 'మహాకాళి', సాయి దుర్గా తేజ్ సంబరాల ఏటిగట్టు సినిమాలు ఉండగా ఇప్పుడు మెగాస్టార్ సినిమా కూడా అదే సీజన్ మీద కన్నేయడంతో ఏం జరగనుంది అనేది చూడాలి.



# బిజినెస్ న్యూస్



## టాటా సన్స్ ఏజీఎం వాయిదా.. చరిత్రలో తొలిసారి




టాటా సన్స్ వార్షిక సర్వసభ్య సమావేశం అనుకున్నట్లుగానే వాయిదా పడింది. తగినంత కోరమ్ లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. టాటా గ్రూపు కంపెనీలకు హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ (ఘ్ను ంశీఅం) చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. మళ్లీ ఎప్పుడు ఏజీఎం నిర్వహించాలనే అంశంపై బోర్డు సభ్యులతో ఛైర్మన్ సంప్రదింపులు జరిపి నిర్ణయం తీసుకోనున్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 18న బాంబే హౌస్‌లో నిర్వహించ తలపెట్టిన ఏజీఎంకు ఛైర్మన్ చంద్రశేఖరన్, కొందరు బోర్డు సభ్యులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. నోయల్ టాటా, మెహ్లీ మిస్త్రీ సహా మరికొందరు సైతం ఆన్‌లైన్‌లో హాజరయ్యారు. అయితే, మహారాష్ట్ర ఛారిటీ కమిషనర్ విధించిన నిషేధం కారణంగా టాటా సన్స్‌లో కీలక వాటాదారు అయిన సర్ రతన్ టాటా ట్రస్ట్ (ఎస్ఆర్‌టీటీ) తన ప్రతినిధిని నామినేట్ చేయడానికి అవకాశం లేకుండా పోయింది. దీంతో ట్రస్ట్ ప్రతినిధి గైర్హాజరీతో కోరమ్ లేకపోవడంతో ఏజీఎం వాయిదా పడింది. ఇదే విషయాన్ని మరో ట్రస్ట్ అయిన సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ ముందుగానే టాటా సన్స్‌కు తెలియజేసింది. దీంతో ఏజీఎం వాయిదా ముందుగా ఊహించినదే. వాస్తవానికి ఈ సమావేశంలో టాటా సన్స్‌కు ప్రస్తుత చంద్రశేఖరన్‌ను డైరెక్టర్‌గా రీనామినేట్ చేసే అంశం పరిశీలనతో పాటు, 2025-26 ఆర్థిక సంవత్సర స్టాండలోన్, ఏకీకృత ఖాతాలను పరిశీలించి, ఆమోదించాల్సి ఉంది. డివిడెండునూ ప్రకటించాల్సి ఉంది.

## వార్ ఎఫెక్ట్: పెరగనున్న కోల్గేట్ ధరలు




ప్రముఖ ఎఫ్ఎంసీజీ కంపెనీ కోల్గేట్-పామోలివ్ తన ఉత్పత్తుల ధరలను పెంచే యోచనలో ఉంది. రానున్న త్రైమాసికాల్లో ధరలు పెంచేందుకు సిద్ధమవుతోంది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ముడిసరుకుల వ్యయం పెరగడమే ఇందుకు కారణం. కంపెనీ లాభాల మార్జిన్లను కాపాడుకొనేందుకు ఈ ధరల పెంపు అనివార్యమైందని కంపెనీ పేర్కొన్నట్లుగా పలు అంతర్జాతీయ మీడియా కథనాలు తెలిపాయి. "గతేడాది జీఎస్టీ సవరణ వల్ల ఉత్పత్తుల బరువును పెంచాం. ప్రస్తుతం రూ.10, రూ.20 నుంచే కోల్గేట్ ఉత్పత్తులను విక్రయిస్తున్నాం. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థి తులతో ముడి సరుకుల సరఫరాపై ప్రభావం పడుతోంది. ఇప్పుడు ధరలు పెంచకపోతే భవిష్యత్తులో ద్రవ్యోల్బణ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది" అని కంపెనీ సీఈవో అండ్ ఎండీ ప్రభా నరసింహన్ తెలిపారు. అలాగే, కంపెనీ టూత్ బ్రష్, టూత్ పేస్ట్ రెండింటిలోనూ ప్రీమియం ఉత్పత్తులను తయారు చేయడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. మరోవైపు, కోల్గేట్-పామోలి వ్‌కు చెందిన పర్సనల్ కేర్ బ్రాండ్ పామోలివ్ మార్కెట్ పనితీరుపై ప్రభా నరసింహన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కంపెనీ ఉత్పత్తుల మార్కెట్‌ను మరింత బలోపేతం చేసుకునేందుకు బాంబే షేవింగ్ కంపెనీతో జట్టు కట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ కంపెనీ పతాంజలి, హేలియోన్ కంపెనీకి చెందిన సెన్సోడైన్, హిందూస్థాన్ యుని లీవర్‌కు చెందిన పెప్సోడెంట్ ఉత్పత్తులతో పోటీపడుతోంది.

## మన స్టాక్‌మార్కెట్‌ను కొల్లగొట్టిన జేన్‌స్ట్రీట్‌కు ఊహించని షాక్




'పొట్టోడిని పొడుగోడు కొడితే.. పొడుగోడిని పోచమ్మ కొట్టిందంట'.. సరిగ్గా ఈ సామెత అమెరి కాకు చెందిన ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ జేన్‌స్ట్రీట్‌కు సరిపో తుందేమో. భారత స్టాక్ మార్కెట్‌ను కొల్లగొట్టి దేశం లో నిషేధం ఎదుర్కొన్న ఈ సంస్థకు.. వాల్‌స్ట్రీట్‌లో తాజా గా గట్టి షాక్ తగిలింది. నేరు గా ఈ కంపెనీ నష్టపోన ప్పటికీ.. నమ్మి పెట్టుబడి పెట్టిన ఓ హెడ్జ్‌ఫండ్ భారీగా నష్టపోవడంతో జేన్‌స్ట్రీట్‌కూ భారీగానే నష్టం వాటిల్లింది. వక్రమార్గంలో భారత స్టాక్ మార్కెట్‌ను మోసం చేసిన ఈ సంస్థకు.. ఏడాది తిరగకముందే అంతకు రెండు, మూడింతలు నష్టపోవడం గమనార్హం. ఇంతకీ ఏం జరిగిందంటే? ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధకుడైన 24 ఏళ్ల లియోపోల్డ్ ఆస్చెన్‌బ్రెన్నర్ ఆస్చెన్‌బ్రెన్నర్ సిట్యువేషనల్ అవేర్‌నెస్ పేరిట హెడ్జ్ ఫండ్‌ను స్థాపించాడు. 19 ఏళ్లకే కొలంబియా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడైన ఈయన.. గతంలో ఎఫ్‌టీఎక్స్, ఓపెన్‌ఏఐలలో పనిచేశాడు. అయితే, సెమీకండక్టర్ షేర్లపై సిట్యువేషనల్ అవేర్‌నెస్ పెట్టిన పెట్టుబడులు బెడిసికొట్టడంతో ఈ సంస్థ తీవ్ర సంక్షోభంలో పడింది. దీంతో ఈ హెడ్జ్ ఫండ్‌లో పెట్టుబడులు కలిగిన జేన్‌స్ట్రీట్‌కూ భారీగా నష్టం వాటిల్లింది.

ఏం జరిగింది?

సిట్యువేషనల్ అవేర్‌నెస్ సంస్థ జూన్ నెలలో శాన్‌డిస్క్‌లో 5.7 బిలియన్ డాలర్లు, మైక్రాన్ టెక్నాలజీలో 5.6 బిలియన్ డాలర్లు చొప్పున పెట్టుబడులు పెట్టింది. జులైలో శాన్‌డిస్క్ షేర్లు 47 శాతం, మైక్రాన్ షేర్లు 29 శాతం మేర కుప్పకూలాయి. దీంతో కేవలం ఒక్క నెలలోనే పోర్ట్‌ఫోలియో విలువ దాదాపు 67 శాతం ఆవిరైంది. కంపెనీ పోర్ట్‌ఫోలియోలో దాదాపు 10 శాతం వాటా కలిగిన బ్లూమ్ ఎనర్జీ షేర్లు కూడా అదే నెలలో 31 శాతం పడిపోయాయి. టీఎస్ఎంసీ, నెబియస్ షేర్లలో పెట్టిన పెట్టుబడులు కూడా నష్టాలను మిగిల్చాయి. ఫలితంగా 45 బిలియన్లుగా ఉన్న ఫండ్ విలువ దాదాపు 10 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఈ పతనం కారణంగా వాల్ స్ట్రీట్ ట్రేడింగ్ సంస్థ జేన్ స్ట్రీట్ దాదాపు 15 బిలియన్ డాలర్లు నష్టపోయినట్లు తెలిసింది. అంటే భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ.1.25 లక్షల కోట్లకు పైమాటే.

ఇదీ జేన్ స్ట్రీట్ కథ

మన స్టాక్‌మార్కెట్‌లో చట్టవ్యతిరేక విధానాల ద్వారా, అక్రమంగా రూ.వేల కోట్లు ఆర్జించినట్లు తేలడంతో గతేడాది జులైలో మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ నిషేధం విధించింది. స్టాక్‌మార్కెట్లో ఇండెక్స్ (ఆయా రంగాల సూచీ) ధరలను ప్రభావితం చేసి, మదుపరుల సొమ్మును ఈ సంస్థ కొల్లగొట్టింది. దాదాపు రూ.44,358 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు సెబీ నిర్ధారించింది. కొన్నింట్లో వచ్చిన నష్టాలను మినహాయిస్తే నికరంగా రూ.36,671 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు గుర్తించింది. దీంతో రూ.4,843 కోట్లు జరిమానాగా చెల్లించాలని సెబీ ఆదేశించింది. ఈ పరిణామం జరిగిన ఏడాది తర్వాత జేన్‌స్ట్రీట్‌కు తన పెట్టుబడుల రూపంలో భారీ మొత్తంలో నష్టం వాటిల్లడం కొసమెరుపు.

## యూట్యూబ్‌లో వ్యూస్ లెక్కించే విధానంలో కీలక మార్పు




గూగుల్‌కు చెందిన ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ వ్యూస్ లెక్కించే విధానంలో కీలక మార్పు తీసుకురాబోతోంది. వీడియో ప్రారంభమైన తొలి ఫ్రేమ్ నుంచే ఇకపై వీడియో వ్యూ కౌంట్ ప్రారంభవుతుంది. అన్ని ఫార్మాట్లకు వ్యూస్ లెక్కింపు విధానంలో ఏకరూపత ఉండాలన్న ఉద్దేశంతో ఈ మార్పు చేపడుతోంది. ఆగస్టు 24 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఈ విధానం అమల్లోకి రానుంది. యూట్యూబ్‌లో ప్రస్తుతం లాంగ్ ఫార్మాట్ వీడియోలను ఎవరైనా 30 సెకన్లు పాటు వీక్షిస్తేనే వ్యూగా లెక్కిస్తున్నారు. ఇకపై వీడియో ప్రారంభమైన తొలి ఫ్రేమ్ నుంచే వ్యూగా కౌంట్ చేస్తారు. యూట్యూబ్ షార్ట్స్‌లో ఈ విధానాన్ని యూట్యూబ్ ఇప్పటికే అమలు చేస్తోంది. కొత్తగా లాంగ్ ఫార్మాట్ వీడియోలకూ వర్తింపజేయనుంది. వీడియో ప్లే అయిన వెంటనే, లేదా ఎవరైనా లైవ్‌స్ట్రీమ్‌లోకి ప్రవేశిం చిన వెంటనే ఇకపై పబ్లిక్ వ్యూ నమోదవుతుంది. కేవలం వీడియో ప్లే అయిన తర్వాత చూసి వెళ్లిపోయిన వారిని, ఎక్కువ సమయం చూసిన వారిని వేర్వే రుగా చూపించేందుకు యూట్యూబ్ అనలిటిక్స్‌లో 'ఎంగేజ్డ్ వ్యూస్' ఆప్షన్‌ను ఉంటుంది. దీనిద్వారా నిజంగా తమ కంటెంట్‌ను ఎంతమంది చూస్తున్నారో క్రియేటర్లు తెలుసుకోగలుగుతారు. అయితే, ఈ మార్పు వల్ల ఆదాయం, మానిటైజేషన్‌పై ఎలాంటి ప్రభావం ఉండబో దని యూట్యూబ్ స్పష్టంచేసింది. యూట్యూబ్ పార్ట్‌నర్ ప్రోగ్రామ్‌ను అనుసరించే చెల్లింపులు కొనసాగుతాయని స్పష్టంచేసింది. ఈ మార్పు వల్ల యూజర్లకు వచ్చే ప్రయోజనం ఏమీ లేనప్పటికీ.. క్రియేటర్లకు మాత్రం ఈ ఫీచర్ ఉపయోగపడుతుంది.

## అవంతి విద్యాసంస్థలు వైస్ చైర్మన్ ముత్తంశెట్టి శివ నందిశ్ మరియు కనక శ్రావణిల

### వివాహ వార్శికోత్సవము సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు



**భీమునిపట్నం ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** అవంతి విద్యా సంస్థల వ్యవస్థాపకులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తనయుడు అవంతి విద్యాసంస్థలు వైస్ చైర్మన్ ముత్తంశెట్టి శివ నందిశ్ మరియు కనక శ్రావణి ల వివాహ వార్శికోత్సవము సందర్భంగా వివిధ ఆశ్రమ వాసులకు అనగా లిటిల్ హగ్స్, తాళ్లవలస, బాబా ఆశ్రమం, నేరెళ్లవలస, అమ్మఒడి, మధురవాడ నందు పలు సేవా కార్యక్రమాలను, నారాయణ సేవ ఆశ్రమ గోవులకు ఒక రోజు నారాయణసేవ అలాగే శ్రీ సాయి నాధునికి పూజలు, అభిషేకములను చేయించారు.

శివ నందీశ్ దంపతులకు శ్రీ సాయి నాధుని ఆశీస్సులతో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని అన్ని విధముల శుభములు కలగాలని కోరుతూ స్వామీజీ మరియు ఆశ్రమ వాసులు దీవించారు

## పోర్ట్ కాలుష్యంపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



- విశాఖ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి
- పోర్ట్‌లో పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**అమరావతి, ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** విశాఖపట్నం నగరాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న పోర్ట్ కాలుష్య సమస్యపై దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో గళమెత్తారు. విశాఖ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పోర్ట్ కాలుష్యాన్ని నియంత్రించేందుకు తక్షణమే సమగ్ర చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సుందరమైన, ఆహ్లాదకరమైన విశాఖ నగరం పోర్ట్ నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని అనేక ప్రాంతాలు పోర్ట్ కార్యకలాపాల కారణంగా ఎక్కువగా ప్రభావితమవుతున్నాయని, ప్రజలు ఇళ్లలోనే కాకుండా రోడ్లపై కూడా దుమ్ము కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తీసుకు వచ్చారు. పోర్టులోని బెర్తులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించడం వల్ల పోర్ట్ యాజమాన్య పర్యవేక్షణ కొంత మేర తగ్గిందని, కొంతమంది ఆపరేటర్లు పర్యావరణ నియమాలను పూర్తిస్థాయిలో పాటించక పోవడం వల్ల కాలుష్య సమస్య మరింత తీవ్ర మవుతోందని పేర్కొన్నారు. సీ పోర్ట్ వంటి సంస్థలు కొన్ని నిబంధనలు పాటిస్తున్నప్పటికీ, మిగిలిన ఆపరేటర్లు కూడా తప్పనిసరిగా అన్ని పర్యావరణ ప్రమాణాలను పాటించేలా కఠిన పర్యవేక్షణ ఉండాలని కోరారు.

**బల్క్ కార్గో నిర్వహణలో నిబంధనలు తప్పనిసరి**

బల్క్ కార్గో, ముఖ్యంగా బాక్సైట్ వంటి ధూళి రేణువులు ఎక్కువగా వ్యాపించే సరుకుల లోడింగ్, అన్‌లోడింగ్ సమయంలో తప్పనిసరిగా వాటర్ స్ప్రింక్లింగ్ చేయాలని ఎమ్మెల్యే సూచించారు. స్టాక్స్‌ను పూర్తిగా తార్పాలిన్లతో కప్పి ఉంచాలని, రవాణా సమయంలో లారీలపై కార్గోను పూర్తిగా కప్పేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పోర్ట్ పరిధిలో స్టాక్ యార్డుల వద్ద, రోడ్లపై పేరుకుపోయే దుమ్మును నియంత్రించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని తెలిపారు. కేవలం నీటిని పిచికారీ చేయడం వల్ల దుమ్ము వాహనాల టైర్లకు అంటుకుని నగరంలోకి వ్యాపించే అవకాశం ఉందని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక డస్ట్ క్లీనింగ్ యంత్రాల సంఖ్యను పెంచాలని సూచించారు.

**గ్రీన్ బెల్ట్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక అవసరం**

పోర్ట్ పరిసర ప్రాంతాల్లో గ్రీన్ బెల్ట్‌ను పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కోరారు. గత కొంతకాలంగా గ్రీన్ బెల్ట్ అభివృద్ధిపై తగినంత దృష్టి లేదని, పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల్లో అమలు చేస్తున్న అండర్‌గ్రౌండ్ స్టాక్ సిస్టమ్ వంటి ఆధునిక విధానాలను పరిశీలించి, సాధ్యమైన చోట విశాఖపట్నం పోర్టులో కూడా అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

**క్లోజ్డ్ గోడౌన్ల సంఖ్య పెంచాలి :** పోర్టులో ప్రస్తుతం ఏర్పాటు చేసిన క్లోజ్డ్ గోడౌన్లతో పాటు మరిన్ని గోడౌన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న వాటికి అదనంగా సుమారు 10 వరకు క్లోజ్డ్ గోడౌన్లు ఏర్పాటు చేస్తే బల్క్ కార్గో వల్ల గాలిలోకి ధూళి వ్యాప్తి గణనీయంగా తగ్గుతుందని వివరించారు.

## ఆగస్టు 20న జరుగు బహిరంగ సభకు

# డ్రైవర్లు పెద్ద సంఖ్యలో తరలి రండి

### జి.వామనమూర్తి పిలుపు




**విశాఖపట్నం ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** ఆగస్టు 20న జరుగు బహిరంగ సభకు డ్రైవర్లు పెద్ద సంఖ్యలో తరలి రండి జి వామన మూర్తి పిలుపు డ్రైవర్లకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తేదీ 17- 8- 2026 ఉదయం 10 గంటలకి ద్వారకా నగర్ బుద్దిన పార్క్ జంక్షన్ లో డ్రైవర్ల నిరసన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఆటో అండ్ మోటార్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో డీజీలు పెట్రోలు వంట గ్యాస్ నిత్యవసర వస్తువుల తగ్గిస్తామని సంవత్సరానికి రెండు కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి 12,000 గడిచిన ఒక హామీ అమలు చేయలేదని మండిపడ్డారు పెంచిన ధరల వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే డ్రైవర్లకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్తో కూడిన సంక్షేమ బోర్డు చేస్తామని జీవో నెంబర్ 21 31 రద్దు చేస్తామని వాహన మిత్ర 15 వేల రూపాయలు ఇస్తాము ప్రమాద వ్యక్తిగత బీమా పాలసీ అమలు చేస్తామని హామీ 2000 గడిచిన చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దారుణం అన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీల వెంటనే అమలు చేయాలని ఆగస్టు 21 విశాఖలో జరుగు రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయాలని డ్రైవర్లకు పిలుపునిచ్చారు 20-8-2026 లక్ష్మి వారం 9:30 కి జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద డ్రైవర్ పెద్ద సంఖ్యలో తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు ఓలా ఉబర్ రాపిడో శ్రీ శక్తి పథకం వల్ల ఆదాయం కోల్పోయిన డ్రైవర్లకు ప్రభుత్వం నెలకి 10000 రూపాయలు జీవన భృతి ఇవ్వాలని 2026 వాహన మిత్ర వెంటనే విడుదల చేయాలని 2026 ఆగస్టు 20- 21 న విశాఖలో జరుగు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ 20- 8- 2026 లక్ష్మివారం ఉదయం 9:30 కి ఆర్టీసీ కాంప్లెక్స్ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరుగు బహిరంగ సభకు ఆటో మరియు వ్యానులు స్టాండ్లనుండి డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమములో స్టాండ్ అధ్యక్షులు యు శివాజీ రావి కృష్ణ కే రాజు ఏ నర్సింగ్ పి మహేష్ ఎం రాజు శ్రీనివాసరావు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### నరసరావుపేటలో భారీ అగ్నిప్రమాదం.. మూడు కార్లు దగ్గం

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట): పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. వినుకొండ రోడ్డులోని ఎన్ఎస్‌బీ కార్ డెకార్‌లో సిబ్బంది వెల్డింగ్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తూ మంటలు అంటుకున్నాయి. ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో సిబ్బంది కార్ సర్వీసింగ్ సెంటర్ నుంచి బయటకు వచ్చేశారు. మూడు కార్లకు మంటలు వ్యాపించాయి. పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు అలుముకున్నాయి. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఘటనలో సుమారు రూ.50 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక సిబ్బంది అంచనా వేస్తున్నారు.

## అక్టోబర్ 10, 11న విశాఖలో సాహిత్య సమ్మేళనం




**విశాఖపట్నం ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** తెలుగు సాహిత్యాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వర్ధమాన సాహితీవేత్తలకు వేదిక కల్పించే లక్ష్యంతో అక్టోబర్ 10, 11 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే 'సాహిత్య సమ్మేళనం--2026' పోస్టర్‌ను ఆదివారం విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో పలువురు సాహితీవేత్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ద్రవిడ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కెఎస్.చలం, సాహిత్య ప్రస్థానం మేనేజర్ ఎంవిఎస్.శర్మ, అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్స్ ఇన్‌ఛార్జి జివిఎస్.రాజేశ్వరరావు, సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి చీకటి దివాకర్, అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు, సీనియర్ జర్నలిస్ట్ నల్లి ధర్మారావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో రెండు రోజులపాటు ఈ సాహిత్య సమ్మేళనం జరగ నుందన్నారు. కథ, కవిత్వం, విమర్శ తదితర సాహిత్య ప్రక్రియలపై ప్రముఖ సాహితీ వేత్తల ప్రసంగించడంతో పాటు, సమకాలీన సాహిత్య ధోరణులు, సాహిత్యంలో వస్తోన్న మార్పులు, కొత్త తరం రచయితలు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చలు జరగనున్నామని తెలిపారు. వర్ధమాన సాహితీ వేత్తలతో ఇష్టాగోష్టి, సాహిత్య చర్చలు, ప్రసంగాలు ఈ సమ్మేళనంలో ప్రధానంగా ఉంటాయన్నారు యువ రచయితలు, కవులు తమ ఆలోచనలు, అనుభవాలను పంచుకునేందుకు ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తుం దన్నారు. ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల సాహిత్యాభిమానులు, రచయితలు, కవులు, విద్యార్థులు, వర్ధమాన సాహితీ వేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమ్మేళనాన్ని సాహితీ స్రవంతి, అల్లూరి సీతారామ రాజు విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. పాల్గొనదలచిన వారు రిజిస్ట్రేషన్ రుసుము రూ.100 చెల్లించి నిర్వాహకుల వాట్సాప్ నెంబర్లకుగానీ, sahithisammelanam vizag@gmail. com కుగానీ వారి వివరాలు పంపించాలని కోరారు. వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ప్రముఖ కవులు పాయల మురళీకృష్ణ, జివిఎస్.జయపాల్ రావు, రచయిత ఈరదాసు తిరుపతిరాజు, సాహితీ స్రవంతి శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, విశాఖ జిల్లా అధ్యక్షులు పి.ఫ్రాన్సిస్, ఉపాధ్యక్షులు కె.సంతోషం, పాత్రికేయులు డి.రవికుమార్, కోరాడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి పుష్కరిణి మరమ్మతులు..

## పనులను పరిశీలించిన తితిదే అదనపు ఈవో



**తిరుమల, ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో శ్రీవారి పుష్కరిణి మరమ్మతులు కొన సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం పుష్క రిణి వద్ద జరుగు తున్న పనులను తితిదే అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయాలని అధికారు లకు సూచించారు. అదేవిధంగా పుష్కరిణి లోతు తెలి సేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం




**భీమునిపట్నం ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆదేశాల మేరకు "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తగరపువలసలో కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీ వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, బోధనా మరియు బోధనేతర సిబ్బందితో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్యార్థుల భవిష్యత్తుపై వాటి ప్రభావం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన మరియు బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా, ఇతరులను కూడా వాటి దుష్ప్రభావాలపై చైతన్యపరచాలని ఆమె పిలుపునిచ్చారు.

"మాదక ద్రవ్య రహిత సమాజమే -- ఆరోగ్యవంతమైన భారతదేశానికి పునాది" అని పేర్కొంటూ, మాదక ద్రవ్య రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల బోధనా మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'సర్' ప్రక్రియలో ఎటువంటి లోపాలకు తావుండొద్దు: కలెక్టర్



**విజయనగరం, ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా డెంకాడ మండల తహసీల్దార్ కార్యాలయం, పెదతాడివాడ సచివాలయాన్ని కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం పరిధిలోని నాలుగు పోలింగ్ స్టేషన్ల పరిధిలో జారీ చేసిన నోటీసులకు సంబంధించి నిర్వహిస్తున్న హియరింగ్ ప్రక్రియను పరిశీలించారు. హియరింగ్‌కు హాజరైన వ్యక్తులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి అభ్యంతరాలు, వివరాలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులు, సిబ్బందితో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిశీలించారు. నిబంధనల మేరకు హియరింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించిన అనంతరం త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సర్ ప్రక్రియలో ఎటువంటి లోపాలకు తావులేకుండా, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.

## కుమారుడి కోసం కన్నీటి నిరీక్షణ.. 48 గంటలు దాటినా దొరకని ఆచూకీ



**తణుకు ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** జిల్లాలోని ఇరగవరం మండలం అయితంపూడి లాకుల వద్ద ఆదివారం నరసాపురం కాలువలోకి కారు దూసుకెళ్లిన ఘటనలో గల్లంతైన యువకుడి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. అయిదుగురిలో నలుగురు యువకుల మృతదేహాలు ఆదివారం లభ్యం కాగా డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం మోరికి చెందిన చెరుకూరి రాజారామ్‌చరణ్ ఆచూకీ రెండు రోజులు అవుతున్నా ఇంకా దొరకలేదు. ఆదివారం రాత్రి వరకు ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందంతో పాటు గజ ఈతగాళ్లు శ్రమించినా లాభం లేకపోయింది. యువకుడి ఆచూకీ కోసం రెండు ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, పోలీసులు, అగ్నిమాపక అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు. అయితంపూడి కారు ప్రమాదం జరిగిన చోట ఒక బృందం, లాకుల కింద నుంచి మరో బృందం, నరసాపురం కాలువకు ఉప కాలువలుగా ఉన్న చించినాడ తదితర చోట్ల రెండు బృందాలు వెతుకుతున్నాయి.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి



**విజయనగరం :** విజయనగరం పార్వతీపురం మన్యం జిల్లాల్లో సెప్టెంబర్ 12న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగ్గ సివిల్, క్రిమినల్, మోటార్ వెహికల్ ఇన్సూరెన్స్ కేసులును పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. బబితా కోరారు. విజయనగరం పూల్ బాగ్‌లో ఉన్న జిల్లా న్యాయస్థానంలో మంగళవారం న్యాయవాదులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్‌పై కక్షిదారులకు అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఏ. కృష్ణ ప్రసాద్, మొదటి శ్రేణి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్ ఎస్. హెచ్ ఆర్ తేజ చక్రవర్తి, ప్రముఖ న్యాయవాదులు బెల్లాన రవి, నలితం రమేష్, న్యాయవాదులు, పాల్గొన్నారు.

## నరసరావుపేటలో భారీ అగ్నిప్రమాదం

: ఎన్ఎస్‌బీ డెకార్స్‌లో ఎగిసిపడిన మంటలు



**నరసరావుపేట, ఆగస్టు 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నరసరావుపేట పట్టణంలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నరసరావుపేట -- వినుకొండ ప్రధాన రహదారిపై ఉన్న ప్రముఖ వ్యాపార సంస్థ 'ఎన్ఎస్‌బీ డెకార్స్' (చీూదీ ఱవషశీతీం)లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. దుకాణంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించి, పెద్ద ఎత్తున పొగ కమ్ముకోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో దుకాణంలో విలువైన అలంకరణ సామగ్రి ఉండటంతో మంటలు వేగంగా విస్తరించాయి. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్లతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. అయితే ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, నష్ట తీవ్రతపై స్పష్టత రావాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మానవసేవే మాధవసేవ



**గుడివాడ ఆగస్టు 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో (2564 వ కార్యక్రమం ) రాష్ట్ర బీసీ నాయకులు కఠారి రామ్ కుమార్ గారి పుట్టినరోజు కార్యక్రమం రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుడివాడ మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకులు లింగం ప్రసాద్ గారు విచ్చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి బర్తడే కేక్ కటింగ్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు శ్రీకృష్ణ ఎంటర్ప్రైజెస్ ప్రోప్రైటర్ పల్లపోతు వెంకట నాగబాబు గారు గారు, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్ గారు, గుడివాడ నియోజకవర్గ టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షులు లంకపల్లి లాజరు గారు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గొరిపర్తి సుబ్బారావు గారు, యాదవ సంఘం నాయకులు గొరిపర్తి సతీష్ కుమార్ గారు, కఠారి శేషుబాబు గారు, జాజుల తాతారావు గారు, ఫేమస్ టైలర్ బత్తుల ప్రసాద్ గారు, అత్తులూరి బాలాజీ గారు, రామకృష్ణ గారు, తలకొండ సత్యనారాయణ గారు, కొల్లిపర చైతన్య గారు, ప్రముఖ న్యాయవాది పులిపాక వెంకటరాజు గారు, కలిపిండి సతీష్ కుమార్ గారు, తమ్మిరి సురేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యంకు స్టేడియం కమిటీ అభినందనలు...



**గుడివాడ ఆగస్టు 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వం నుంచి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న గుడివాడ ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యంను ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ప్రతినిధులు అభినందించారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, మాజీ కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు, క్వాలిటీ ఫీడ్స్ డైరెక్టర్ కోగంటి ఆంజనేయులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గుడివాడ డివిజన్ పరిధిలో ప్రజలు, రైతుల సమస్యల పరిష్కారానికి ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం సత్వరం స్పందిస్తూ విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా ఎన్టీఆర్ స్టేడియం కమిటీ కార్యదర్శిగా స్టేడియం అభివృద్ధితో పాటు క్రీడల అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. క్రీడాకారులు, క్రీడాభిమానుల తరఫున ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తాను 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, ఈ కాలంలో ఎంతోమంది అధికారులను చూసినప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా పనిచేస్తున్న కొద్దిమంది మంచి అధికారుల్లో ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం ఒకరని యలవర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మధ్యతరగతి వర్గాల నుంచి సామాన్య ప్రజల వరకు ఎవరైనా ఆర్డీవో కార్యాలయానికి వచ్చినప్పుడు వారి సమస్యను అర్థం చేసుకుని శాఖాపరంగా సంపూర్ణ సహకారం అందిస్తున్నారని అన్నారు. మంచి వ్యక్తిత్వం, సమర్థత కలిగిన అధికారికి ప్రభుత్వం నుంచి సేవా పురస్కారం లభించడం ఆయన పనితీరుకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నామని తెలిపారు. గుడివాడ డివిజన్ ప్రజలకు ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం మరిన్ని రోజులు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మాతృభాష తెలుగును పరిరక్షించాలి

– విద్యావ్యవస్థలో మార్పులు అవసరం : యార్లగడ్డ




**గన్నవరం, ఆగస్టు 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మాతృభాష తెలుగును పరిరక్షించడం కోసం విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. అసెంబ్లీలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలను అభినందించారు. ముఖ్యమంత్రి తెలుగు భాష అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.10 కోట్లు కేటాయించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నారని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీ చేయటం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర వంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతు న్నాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ఆధారిత విద్య, స్మార్ట్ తరగతి గదులు, డిజిటల్ బోధన వంటి ఆధునిక విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాలు 85.25 శాతానికి చేరుకోవడం, ప్రైవేటు పాఠశాలల నుంచి లక్ష మందికిపైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం ఈ మార్పుకు నిదర్శనమన్నారు. అయితే రాష్ట్రంలో తెలుగు భాష పరిస్థితిపై యార్లగడ్డ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు తెలుగు మాట్లాడగలుగుతున్నా చదవడం, రాయడం రాని పరిస్థితి ఉండటం బాధాకరమన్నారు. ఇంటర్మీడియట్‌లో ద్వితీయ భాషగా తెలుగును ఎంచుకునే అవకాశం తగ్గిపోవడం కూడా ఇందుకు ఒక కారణమని చెప్పారు. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు ర్యాంకులు, మార్కుల కోసం విద్యార్థులను ఇతర భాషల వైపు మళ్లిస్తున్నాయని పేర్కొన్నారు. మాతృభాషలో విద్యార్థుల ప్రావీణ్యం తగ్గిపోతున్న విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని కోరారు. పదో తరగతి పరీక్షల్లో తెలుగులో 37,679 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేక పోయారని, అదే సమయంలో హిందీలో 1436 మంది, ఆంగ్లంలో సుమారు 8,771 మంది మాత్రమే ఫెయిల్ అయ్యారని తెలిపారు. మాతృభాషలోనే ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు వెనుకబడటం ఆందోళన కలిగించే అంశమన్నారు. తెలుగు భాషను కేవలం ఒక పాఠ్యాంశంగా కాకుండా విద్యార్థుల్లో ఆసక్తి పెంచేలా బోధనా విధానంలో మార్పులు తీసుకురావాలని సూచించారు. గణితం, సైన్స్ మాదిరిగానే తెలుగులోనూ విద్యార్థులు 99 మార్కులు సాధించేలా ప్రశ్నపత్రాల రూపకల్పన, పరీక్షా విధానంలో మార్పులు చేయాలని కోరారు. వ్యాకరణం, క్లిష్టమైన పద్యాలకే పరిమితం కాకుండా గిడుగు రామమూర్తి పంతులు సూచించిన వ్యవహారిక భాషకు ప్రాధాన్యం ఇచ్చేలా పాఠ్యాంశాలను మార్చాలని యార్లగడ్డ సూచించారు. విద్యావేత్తలు, తెలుగు ఉపాధ్యాయులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి తెలుగు బోధనలో అవసరమైన మార్పులపై అధ్యయనం చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్ తరాలకు మాతృభాషను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, విద్యతోపాటు తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇవ్వాలని అసెంబ్లీ వేదికగా యార్లగడ్డ వెంకట్రావు కోరారు.

# నిరుద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేశారు

లోకేశ్‌కు మంత్రి పదవిలో కొనసాగేందుకు నైతిక అర్హత లేదు

– చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణకు అంగీకరించాలి

– వైఎస్సార్‌టీయూసీ స్టేట్ జనరల్ సెక్రటరీ అనగాని రవి



**గన్నవరం, ఆగస్టు 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ రాష్ట్ర చరిత్రలో కనీవిని ఎరుగని మెగా స్కామ్ అని వైఎస్సార్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గన్నవరం ఎంపీపీ అనగాని రవి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లక్షలాది మంది నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడారని, ఉద్యోగమే లక్ష్యంగా నెలల తరబడి చదివి, పరీక్షలు రాసిన అభ్యర్థుల ఆశలను అడియాశలు చేశారని అన్నారు. డీఎస్సీపై ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసి రాష్ట్రంలోని పరీక్షల వ్యవస్థనే అస్తవ్యస్తం చేశారని ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. డీఎస్సీ అంటే లక్షలాది మంది యువతకు ఒక ఉద్యోగ పరీక్ష మాత్రమే కాదని.. వారి కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడిన వ్యవస్థ అని అన్నారు. అలాంటి కీలకమైన నియామక ప్రక్రియను ఇంత గందరగోళంగా, అనుమానాస్పదంగా నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రశ్నాపత్రం తయారీ, అప్‌లోడ్ వంటి అత్యంత గోప్యమైన ప్రక్రియల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రమేయం ఉండటం, పరీక్షల నిర్వహణ వ్యవస్థలో పనిచేసిన వ్యక్తికి అదే పరీక్షల్లో టాప్ ర్యాంకులు రావడం వంటి అంశాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టాప్ ర్యాంకు వచ్చిన వ్యక్తికి ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదు..? అతడి వివరాలు ఎందుకు కనిపించకుండా పోయాయి..? మెరిట్ జాబితాలు ఎందుకు బహిరంగంగా పెట్టలేదు..? మార్కులు, కటాఫ్‌లు ఎందుకు ప్రకటించలేదు..? 1:1 పద్ధతిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలిచి, అన్నీ సక్రమంగా ఉన్న అభ్యర్థులకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదు? అని నిలదీశారు. స్పోర్ట్స్ కోటా పేరుతో మరో దారుణమైన వ్యవహారానికి తెరతీశారని అనగాని రవి ఆరోపించారు. డీఎస్సీ, టెట్ పరీక్షలు రాయకుండానే.. పతకాలు సాధించకపోయినా కేవలం పాల్గొన్న సర్టిఫికెట్లతో టీచర్ ఉద్యోగాలు ఇచ్చే విధంగా నిబంధనలు మార్చడం ఎవరికి ప్రయోజనం చేకూర్చడానికి? అని ప్రశ్నించారు. నిజమైన జాతీయ స్థాయి క్రీడాకారులు ఉద్యోగాల కోసం తిరుగుతుంటే.. కేవలం పార్టిసిపేషన్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు ఇవ్వడం క్రీడాకారులను అవమానించడమేనన్నారు. "ఇన్ని ప్రశ్నలు లేవనెత్తుతున్నా ప్రభుత్వం ఒక్కదానికి కూడా సరైన సమాధానం చెప్పడం లేదు. ఎదురు దాడి చేయడం, విమర్శలను అణచివేయడం తప్ప నిజాలను బయటపెట్టే ప్రయత్నం కనిపించడం లేదు. ఇది కేవలం డీఎస్సీ అభ్యర్థుల సమస్య కాదు. రేపు ఏ ప్రభుత్వ ఉద్యోగ పరీక్ష రాసినా తమ ప్రతిభకు న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్నే ప్రభుత్వం నాశనం చేసింది" అని మండిపడ్డారు. డీఎస్సీ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వ విచారణతో నిజాలు బయటకు రావని, సీబీఐతో స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రం తయారీ నుంచి తుది నియామకాల వరకు ప్రతి దశను విచారించాలని కోరారు. "లక్షలాది మంది యువత జీవితాలను ప్రభావితం చేసిన ఈ వ్యవహారానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బాధ్యత వహించాలి. శాఖలో ఇంత పెద్ద గందరగోళం జరిగి, అభ్యర్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన తర్వాత కూడా పదవిలో కొనసాగడానికి నైతిక హక్కు లేదు. వెంటనే విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలి. అప్పుడే నిరుద్యోగ యువత పట్ల ప్రభుత్వానికి కనీస బాధ్యత ఉందని భావిస్తాం" అని అనగాని రవి స్పష్టం చేశారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌టీయూసీ అండగా ఉంటుందని, అవసరమైతే న్యాయపోరాటంతో పాటు ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలుగా పురందేశ్వరి నియామకంపై బీజేపీ ఎస్సీ మోర్చా హర్షం



**రాజమహేంద్రవరం, ఆగస్టు 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి) ::** భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఎంపిక కావడం పట్ల బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి 2004లో కాంగ్రెస్ పార్టీ తరఫున బాపట్ల లోక్‌సభ నియోజకవర్గం నుంచి తొలిసారి పార్లమెంట్ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. 2009లో విశాఖపట్నం లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా ఎన్నికై, అప్పటి యూపీఏ ప్రభుత్వంలో వాణిజ్యం, పరిశ్రమలు, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీ వైఖరిని వ్యతిరేకిస్తూ పార్టీకి రాజీనామా చేసి, 2014లో భారతీయ జనతా పార్టీలో చేరారు. అనంతరం బీజేపీ మహిళా మోర్చా ప్రభారీగా, ఒడిశా రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా తదితర బాధ్యతల్లో సమర్థవంతంగా పనిచేశారు. 2023 జూలై 4న బీజేపీ కేంద్ర నాయకత్వం ఆమెను ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలిగా నియమించింది. 2024లో జరిగిన ప్రతిష్ఠాత్మక సార్వత్రిక ఎన్నికల్లో రాజమహేంద్రవరం లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి సమీప ప్రత్యర్థిపై 2,39,129 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించడంతో పాటు, పార్టీ అప్పగించిన వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ వస్తున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ సోమవారం ప్రకటించిన బీజేపీ జాతీయ కమిటీలో దగ్గుబాటి పురందేశ్వరి జాతీయ ఉపాధ్యక్షురాలిగా నియమించడం పట్ల ఎస్సీ మోర్చా గోదావరి జోన్ ఇన్‌చార్జ్ దున్న సుమన్ బాబు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మట్టా డి. వెంకట రమణ, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు తగరం సురేష్ బాబు, ఎజ్జల శ్రీనివాస్, మల్లిపూడి రవికుమార్, గోలి దుర్గారావు, పల్లి ధర్మేష్, బొంతు నిరంజన్ బాబు తదితర ఎస్సీ మోర్చా రాష్ట్ర, జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులకు బీజేపీలో సరైన గుర్తింపు లభిస్తుందనడానికి దగ్గుబాటి పురందేశ్వరి నియామకమే నిదర్శనమని వారు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీగా వర్ల రామయ్య ఎంపికపై.... గుడివాడ ఎమ్మెల్యే రాము, టీడీపీ ఎమ్మెల్యేల హర్షం

**మంగళగిరి ఆగస్టు 18 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :**గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ఎంపిక కావడంతో పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. వర్ల రామయ్యకు ఎమ్మెల్సీ పదవి దక్కడం పట్ల గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహా పలువురు ఎమ్మెల్యేలు అభినందనలు తెలిపారు. మంగళవారం సాయంత్రం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో వర్ల రామయ్యను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తదితరులు కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు వర్ల రామయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీగా ఎంపికైన వర్ల రామయ్యకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యేలు... ఆయన రాజకీయ అనుభవం, పార్టీకి అందించిన సేవలను కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యేలతో వర్ల రామయ్య కొద్దిసేపు రాజకీయ అంశాలపై ముచ్చటించారు.

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను కూడా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు వై వి బి రాజేంద్ర ప్రసాద్



**ఉయ్యూరు ఆగస్టు 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఉయ్యూరు జెడ్ పి హెచ్ పాఠశాలలోవ్యాపార వేత్త దండమూడి కిషోర్ గారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్నసరస్వతి దేవి విగ్రహా నిర్మాణానికి మాజీ ఎమ్మెల్సీ వై వి బి రాజేంద్ర ప్రసాద్ గారు ఈ రోజు శంకుస్థాపన చేశారు. అనంతరం రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి నాణ్యమైన విద్యను అందించేందుకు మంత్రి నారా లోకేష్ గారు కృషి చేస్తున్నారని అందుకనే ఎన్నికలలో ఇచ్చినహామీ నీ నిలబెట్టుకుంటూ మెగా డీఎస్సీ ని పారదర్శకం గా నిర్వహించి సుమారు పదహారు వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేశారని అంతే కాకుండా ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా పాఠశాలలో కూడా విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ, మరియు మౌలిక సదుపాయాలు కల్పించారని రాజేంద్ర ప్రసాద్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట నాగేశ్వరావు గారు,దండమూడి కిషోర్ గారు, స్కూల్ ఛైర్మెన్ ఆరేపల్లి శివ సాయి ,మరియు ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జె వి వి జిల్లా అధ్యక్షులు మురళికి ప్రజా ప్రెస్ క్లబ్ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

20న ప్రజా ప్రెస్ క్లబ్ మొదటి వార్షికోత్సవం



**కొండపల్లి ఆగస్టు 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ప్రజా ప్రెస్ క్లబ్ మొదటి వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను జె వి వి జిల్లా అధ్యక్షులు, కొండపల్లి క్రాంతి కాన్వెంట్ వ్యవస్థాపకులు వి. మురళి మోహన్ కు క్లబ్ సభ్యులు అందజేశారు. ఆయనను క్రాంతి కాన్వెంట్ వద్ద స్వయంగా కలిసి సభ్యులు తమ వార్షికోత్సవాన్ని రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మెరుగుమాల రాఘవులు, మీడియా కో ఆర్డినేటర్ పల్లె నరేష్, సభ్యులు నాగరాజు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ద కాలంగా నష్టపరిహారం రాకపోవడంతో బాధితుల "చలో అసెంబ్లీ"కి బ్రేక్

ఆర్డీవో 5 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ – పాదయాత్ర వాయిదా



**మైలవరం, ఆగస్టు 18,ఆగస్టు 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** 2016లో మైలవరం నుండి నూజివీడు వరకు రహదారి విస్తరణలో భాగంగా వెల్వడం, చంద్రాల గ్రామాల్లో సుమారు 130 మంది నివాస గృహాలను కోల్పోయారు. దశాబ్ద కాలం గడిచినా నష్టపరిహారం అందకపోవడంతో బాధితులు సోమవారం మైలవరం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు సిపిఎం పార్టీ సంఘీభావం తెలిపింది. మంగళవారం బాధితులు "చలో అసెంబ్లీ" పాదయాత్రకు పిలుపునివ్వగా, పోలీసులు వెల్వడం, చంద్రాల గ్రామాల్లోని బాధితుల ఇళ్ల వద్దకు చేరుకుని పాదయాత్రను అడ్డుకున్నారు. తాసిల్దార్ అబ్దుల్ దరియా, ఎస్ఐ సుధాకర్, సిఐ కిషోర్ బాబు, సిపిఎం మండల కార్యదర్శి సుధాకర్, బాధితులతో పలుమార్లు చర్చలు జరిపారు. తాసిల్దార్ ఆర్డీవో వి. శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడగా, ఆయన బాధితులతో మాట్లాడి 5 రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో బాధితులు చలో అసెంబ్లీ పాదయాత్రను తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ, అధికారులు ఇచ్చిన హామీ మేరకు 5 రోజుల్లో నష్టపరిహారం చెల్లించకపోతే మరల "చలో అసెంబ్లీ" కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు అనిల్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కు ప్రజా ప్రెస్ క్లబ్ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

20న ప్రజా ప్రెస్ క్లబ్ మొదటి వార్షికోత్సవం



**మైలవరం, ఆగస్టు 18,ఆగస్టు 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ప్రజా ప్రెస్ క్లబ్ మొదటి వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను తహసీల్దార్ శ్రీనివాస మూర్తి కీ క్లబ్ సభ్యులు అందజేశారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వారిని స్వయంగా కలిసి తమ వార్షికోత్సవాన్ని రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మెరుగుమాల రాఘవులు, మీడియా కో ఆర్డినేటర్ పల్లె నరేష్, సభ్యులు వేముల నాగరాజు, కాలగడ్డ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from D.No: 1-3/21-16, Kamakotinagar, Vidyadharapuram, Vijayawada-520 012. (A.P.) and Printed at SKYLINE PRESS, D.No: 1-3/21-16, Kamakotinagar, Vidyadharapuram, Vijayawada-520 012. (A.P.), Associate Editor : K. Neeraja, Ph: 0866-2411299. E-mail: netimanadesam.vja@gmail.com